జిల్లాలో బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించాలి:కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో బాల్య వివాహాల నమోదుకు "0" శాతానికి తీసుకురావాలని.. ఆ దిశగా బాల్య వివాహ నిరోధక కమిటీ సభ్యులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లతో కలిసి అన్ని రెవిన్యూ డివిజన్ల అధికారులతో కలిసి జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో బాల్య వివాహాలు నిరోధించే.. కార్యక్ర మాన్ని గ్రామ స్థాయి నుండే పటిష్టంగా అమలు చేయాలన్నారు. 18 ఏళ్లలోపు బాలికలకు వివాహాలను నిర్వహించే తల్లిదండ్రులు, సహకరించే పెద్దలు, వివాహం చేసుకునే అబ్బాయికి కూడా.. బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం శిక్షార్హులే.. అన్న విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా అవగాహన పెంచే బాధ్యత మహిళా పోలీసులపై ఉందన్నారు. మండల స్థాయిలో మహిళా పోలీసులు.. వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్ అధికారుల సమన్వయంతో.. ఆయా మండలాల్లో అంగన్వాడీ, పాఠశాలలు, కళాశాలలో అనీమిక్ సమస్య ఉన్న బాలికలను గుర్తించాలన్నారు. గర్భినులు, బాలింతలు, బాలలకు అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలపై.. సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీచేశారు. బాల్య వివాహాలు అరికట్టడంలో విఫలమైతే.. సంబందిత సచివాలయ మహిళ పోలీసు సహా.. సంబంధిత సిబ్బందిపై సస్పెన్షన్ వేటు తప్పదని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాలలో.. కేవలం బాలింతలకు, గర్భవతులకు, బాలబాలికలకు మాత్రమే కాకుండా మహిళలకు, వృద్ధులకు కూడా సేవలు సేవలు అందివ్వాలని సూచించారు. వారికి సరైన పౌష్టికాహారం, ప్రణాళిక ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహిస్తూ.. మహిళలు, బాలికలకు రక్త హీనత (అనీమిక్) సమస్యలు రాకుండా ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తల పర్యవేక్షణతో పాటు.. మహిళా పోలీసులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు.

అనువర్తిత కళలపై వర్క్ షాప్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అనువర్తిత కళలు అనేది ఆచరణాత్మక వస్తువులను సౌందర్యంగా, ఆహ్లాదకరంగా చేయడానికి ఉపయోగ పడతా యని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ సురేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో అప్లైడ్ ఆర్ట్ 5 రోజుల వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ సురేంద్రనాథ్ రెడ్డి, గౌరవ అతిథి గా ఫేమస్ ఆర్టిస్ట్ వై.శేష బ్రహ్మం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.విద్యార్థుల కోసం ఈ రోజు నుండి 30 వ తేదీ వరకు 5 రోజులపాటు యూనివర్శిటీలో క్యాంపస్ లో ప్రముఖ చిత్రకారులు శేష బ్రహ్మంగారిచే వర్క్ షాప్ నిర్వహించారు.ఇందులో డ్రాయింగ్, స్కెచ్చింగ్ లో మెళకువలు,వివిధ రకాల చిత్రణా మాధ్యమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు.ఫేమస్ ఆర్టిస్ట్ వై.శేష బ్రహ్మంమాట్లాడుతూ ప్రకృతిని చిత్రకారుడు చూసే దృష్టికోణం భిన్నంగా ఉంటుందని చూసే ప్రతి వస్తువులోనూ ప్రత్యేకతను చూడగలిగి దానికి రంగులద్ది కెన్వాసు మీద చిత్రంగా మలచగలగడం ఒక్క ఆర్టిస్ట్ కే సొంతం అని అన్నారు.శేష బ్రహ్మంగారు బ్లాక్ అండ్ వైట్ పెన్సిల్ రెండరింగ్ లోని వివిధ పద్ధతులను, షేప్స్, పెరస్పెక్టివ్ డ్రాయింగ్, మోడల్ డ్రాయింగ్, ఫ్రీహేండ్ డ్రాయింగ్, హ్యూమన్ అనాటమీ తదితర అంశాలను విద్యార్థులకు ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ఈ కార్యక్రమం లో అప్లైడ్ ఆర్ట్ అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

ఖాదర్‌బాషకు గుర్రంజాషువ స్మారక జీవిత సాఫల్య పురస్కారం

విశాలాంధ్ర-పీలేరు: గుర్రం జాషువ స్మారక జీవిత సాఫల్య జాతీయ పురస్కారాన్ని పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహు భాషా రంగస్థల, టివి, సినిమా కళాకారు లు 'ఆల్ ది బెస్ట్' ఖాదర్ బాష షేక్ అందుకున్నారు. ఈ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం హైదరాబాదులోని తెలంగాణ సరస్వత భవనం లో అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కావడి ఎల్లయ్య రచించిన జవరాలు, సాల్వేషన్ పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో అభిలాష హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సరోజినమ్మ, గుర్రం జాషువా మనవడు సందేశ్, ప్రముఖ సినీ కమెడియన్ సుదర్శన్, సినీనటి ఫైజా జాన్, మరో సినీనటి కుక్క పద్మ, బస్ స్టాప్ సినిమా కోటేశ్వరరావు, రచయిత, దర్శకులు కరుణా కర్, విజయ చిత్ర పత్రిక సంపాదకులు విజయ్, జవరాలు సాల్వేషన్ పుస్తకాల రచయిత కావడి ఎల్లయ్య, అడ్వకేట్ అడ్వైజర్ శ్రీరామ్, సింగరేణి ఉద్యోగి డాక్టర్ కొండ సతీష్, యాంకర్, సింగర్ రజని పాల్గొన్నారు.

చంద్రబాబు జనంలోకి వెళ్లకుండా చేసేందుకే ప్రభుత్వ పన్నాగం

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తూ ప్రజా వ్యతిరేక పాలనతో జగన్ ఆకృత్యాలను చూడలేక తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జనంలోకి వెళుతుంటే భయపడి అక్రమ కేసులు బనాయించారని టిడిపి సీనియర్ నేత జగన్ రాజు అన్నారు. సోమవారం రాజంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు పర్యటనలకు పెద్ద ఎత్తున జనం రావడం చూసి వచ్చే ఎన్నికల్లో గద్దె దిగడం ఖాయమని భావించి ఎలాగైనా జనంలోకి రాకుండా చేసేందుకే జగన్ పన్నాగం పన్నారని పేర్కొన్నారు. 18 రోజుల్లో ఒక్క ఆధారం బయట పెట్టలేకపోయారని ఇంకా ఎన్ని రోజులు ప్రజానేతను జైల్లో పెడతారు అని ప్రశ్నించారు. తమ పార్టీ అధినేతకు కోర్టులంటే ఎంత గౌరవం అని అందుకే విచారణలో కూడా సూటిగా సమాధానం చెబుతున్నారని అయినా మరల పొడి పొడిగించాలని సిఐడి పిటిషన్ వేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో జగన్ నాయకత్వంలో ఆకృత్యాలను ప్రజలు ఎంతో నిశితంగా పరిశీలిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వైకాపా పాలనకు రాజకీయ సమాధి కట్టడం ఖాయమన్నారు. జేపీ వెంచర్స్ పేరుతో ఇసుకను దోచుకుంటున్నది ఎవరో జనం కు తెలుసు అన్నారు. మద్యం ధరలు విపరీతంగా పెంచి పేదల రక్తం తాగుతూ వందల కోట్లు ఎవరి జేబులోకి చేరుతున్నది అందరికీ తెలిసిన రహస్యమే అన్నారు. రైతులకు డిజిటల్ మీటర్ల పేరుతో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్కో మీటర్ కు వేల రూపాయలు పెంచి వేలకోట్లు దండుకున్నది జగన్ కాదా అని ప్రశ్నించారు. సిఐడి తో రోజుకో కుట్ర పన్ని ఎన్ని రోజులు జైల్లో పెడతారో అంతకు అంత మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోమర నరసయ్య, మాజీ జెడ్పిటిసి పెంచలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గండికోట మునక గ్రామాలకు నష్టపరిహారం చెల్లించాలి

పునరావాస కాలనీల్లో మౌళిక సదుపాయాలు కల్పించే వరకూ పోరాటం

కొండాపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ చేపట్టిన దీక్షలలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

దీక్షలను భగ్నం చేసి అరెస్ట్ చేసిన పోలీసులు అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

విశాలాంధ్ర -కొండాపురం: గండికోట ప్రాజెక్టు నిర్మాణంలో కొండాపురం మండలంలోని 22 మునక గ్రామాలకు నష్టపరిహారం, పునరావాస కాలనీల్లో మౌళిక సదుపాయాలు కల్పించే వరకూ పోరాటం చేస్తామని సోమవారం స్థానిక కొండాపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ చేపట్టిన దీక్షల ప్రారంభంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.వి సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి మనోహర్ బాబు, డి హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు బందెల ఓబయ్య, రైతు సంఘం నాయకులు జయంతు, ఏఐటీయూసీ నాయకులు వెంకటరమణ చేపట్టిన దీక్షలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి రాగానే నీటిపారుదల ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించి కరువు నుండి విముక్తి చేసి తన తండ్రి ఆశయాలను నెరవేరుస్తానని చెప్పి నాలుగున్నర సంవత్సరాల పాలనలో అమలు చేయలేకపోయారన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడప జిల్లాలోని కోట ప్రాజెక్టు నిర్మాణంలో ఇల్లు, భూములు సర్వం కోల్పోయి అభివృద్ధి కోసం త్యాగం చేసిన కొండా పురం మండలంలోని 22 మునక గ్రామాల ప్రజలకు నష్టపరిహారం చెల్లించడంలో తీవ్రమైన నిర్లక్ష్యం సాగుతుం దన్నా రు. గండికోట ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 26.9 టీఎంసీల సామర్ధ్యంతో నింపి రాత్రికి రాత్రి ఊర్లకు ఊర్లు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశిస్తే అంగీకరించిన ప్రజలకు ఇప్పటికీ పరిహారం అందలేదన్నారు. చిన్నపల్లి గ్రామాన్ని నీళ్లన్నీ చుట్టుముట్టి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. కానీ పరిహారం చెల్లింపులో పట్టించుకోవడం లేదన్నారు. సుగుమంచిపల్లె గ్రామంలో పూర్తిగా భూములు తీసుకొని, సగం ఊరికి మాత్రమే పరిహారం చెల్లించి, మిగిలిన సగం ఊరికి చెల్లించకుండా ఊరి చుట్టూ నీళ్లు పెట్టి ఉరితాడు బిగించారన్నారు. పి అనంతపురం మొదలు అనేక గ్రామాలకు నష్టపరిహారం చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 14 గ్రామాల ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకారం 10 లక్షలకు గాను ఇంకా 3,25,000 చెల్లించాలి అన్నారు. పాత కొండాపురంలో నష్టపరిహారం చెల్లించక అక్కడే నివాసముంటున్నప్పటికీ మౌలిక సదుపాయాలైన రోడ్లు కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులకు రాకపోకలకు దారి లేక పాఠశాలకు మానుకోవాల్సి వస్తుందన్నారు. ఎంతో చరిత్ర కలిగిన కొండాపురంలో ప్యాసింజర్ రైలు నిలుపుదల చేయడం లేదని అనేక పర్యాయాలు రైల్వే అధికారులకు విన్నవించిన ఫలితం లేదన్నారు. పునరావాస కాలనీలలో కొండ చరియలు విరిగిపడి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఇసుక అక్రమ రవాణాతో పొట్టిపాడు తిమ్మాపురం రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది అన్నారు. గండికోట ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసి పరిహారం కోసం, సదుపాయాల కోసం ప్రాధేయ పడాల్సిన దుస్థితి జగన్ పాలనలో ఎదురవుతోందన్నారు. ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం ఒక సెంటు జాగా వదులుకొని జగన్మోహన్ రెడ్డి వారి బంధు గణానికి నిర్వాసితుల బాధ ఎట్లా అర్థమవుతుందన్నారు. పరిహారం కోసం సిపిఐ నాయకత్వం శాంతియుతంగా దీక్షలు చేపట్టగా పోలీసులు అనుమతి నిరాకరించడంతో పాటు దీక్షలను భగ్నం చేసి అరెస్టు చేసి ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం ప్రభుత్వ దాష్టికానికి నిదర్శనం అన్నారు. చివరికి కొండాపురం పోలీస్ స్టేషన్ మునిగిపోతే నిర్మాణానికి నిధుల కేటాయింపు కూడా జరగలేదన్నారు. నాలుగు దశాబ్దాలుగా వైఎస్ కుటుంబానికి రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన కడప జిల్లా ప్రజల గుండెకాయ లాంటి గండికోట ప్రాజెక్టు నిర్వాసితుల సమస్య పరిష్కరించలేని జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకం, పోలవరం ప్రాజెక్టు ఏ విధంగా పూర్తి చేస్తాడు రాయలసీమ కన్నీటి కష్టాలు ఏ విధంగా తీరుస్తాడని వారు ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజల సమస్యలపై స్పందించి ముఖ్యమంత్రిని ఒప్పించి నిధులు రాబట్టాల్సిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇసుక మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి నష్టపరిహారం పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ ప్రభాకర్ రావు తో పాటు చిన్నపల్లి, సుగుమంచిపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఫిర్యాదిదారులకు సత్వర న్యాయం అందించాలి:ఎస్పి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: స్పందన ద్వారా అందిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో సత్వర న్యాయం అందించాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ బి క్రిష్ణ రావు జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటిలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ నేరుగా స్వీకరించి ప్రజలతో మమేకమయ్యారు. ప్రజలు అందించిన వివిద సమస్యల కు త్వరితగతిన పరిష్కారం చూపి సత్వర న్యాయం చేకుర్చాలన్నారు. స్పందన ద్వారా "50" ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. జిల్లాలోని పోలీసు అధికారులు ఆయా అర్జీలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రజల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని ఎస్పీ భరోసా ఇచ్చారు.

బీసీ సంఘం అధ్యక్షుడుగా పుట్టా ప్రభాకర్

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గ బీసీ సంఘము అధ్యక్షుడుగా పుట్టా ప్రభాకర్ నియామకం పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పుట్టా ప్రభాకర్ యాదవ్ ను నియమించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ మైదుకూరు టీడీపీ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ కి జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

రోటరీ క్లబ్ ఆఫ్ అన్నమయ్య నూతన అధ్యక్షులుగా నాగచంద్ర శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: రోటరీ క్లబ్ ఆఫ్ అన్నమయ్య నూతన అధ్యక్షులుగా ఊటు కూరు ఎంపీటీసీ నాగ చంద్ర శేఖర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ అన్నమయ్య మాజీ గవర్నర్ చిన్నపరెడ్డి, సహాయ గవర్నర్ జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన క్లబ్ అధ్యక్షులు నాగ శేఖర్ రెడ్డి, కార్యదర్శి రాఘవేంద్ర, కోశాధికారి మిరియం శ్రీనివాసులు యాదవ్ లను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించి ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సహాయ గవర్నర్, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన వారు రోటరీ క్లబ్ సిద్ధాంతాలను అనుసరిస్తూ సమాజ సేవకు పాటుపడాలని సూచించారు. అధ్యక్షులు నాగ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాలలో సేవ చేసేందుకు రోటరీ క్లబ్ ద్వారా తనకు అవకాశం కల్పించిన జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సేవ చేయడంలో రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని, తమ సంస్థ ద్వారా భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ నాయకులు ఆకేపాటి మురళి రెడ్డి, పోలా రమణారెడ్డి, మహేష్ రెడ్డి, శివారెడ్డి, వెంకటరెడ్డి, పృథ్వీ రెడ్డి, పాపినేని విశ్వనాథ్ రెడ్డి, నాగ హరి, చికెన్ శ్రీను, పెరకం శంకర్, గొబ్బిళ్ళ త్రినాథ్, మాధవరం అనిల్, పిచ్చిరెడ్డి, విశ్వనాథ్, సంగీత సుబ్బరాయుడు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో అన్నమాచార్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - రాజంపేట: మూడవ రాష్ట్ర స్థాయి గ్రాప్లింగ్ రెజ్లింగ్ పోటీలు చంద్రపాలెం, మధురవాడ, విశాఖపట్నం జిల్లా నందు ఈనెల 23, 24వ తేదిలలో నిర్వ హించడం జరిగింది. ఈ పోటీలలో బోయనపల్లి లోని అన్నమా చార్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొని ఒక బంగారు పతకం, ఆరు రజిత పతకాలు సాధించడం జరిగిందని కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 58 కేజీల విభాగంలో బిటెక్ సివిల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న టి నరసింహ పవన్ రెడ్డి బంగారు పతకం, అలాగే బిటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న కె సాయివిఘ్నేశ్వర్ రెడ్డి, బిటెక్ తృతీయ సంవత్సరం ఎ.ఐ.అండ్.డీఎస్, కె హరినాథ్ నాయుడు, బిటెక్ ద్వితీయ సంవత్సరం సీఎస్ఈ-డీఎస్ చదువుతున్న వై దినేష్ కుమార్ లు రజిత పతకాలను సాధించడం జరిగిందని వారు తెలియజేశారు. తమ కళాశాల విద్యార్థులు బంగారు, రజత పతకాలు సాధించడం ఎంతో గొప్పవిషయమని కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణలు హర్షంవ్యక్తం చేశారు. అనంతరం కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి నాగముని మాట్లాడుతూ పై పతకాలు సాధించిన విద్యార్థులు ఈనెల 28వ తేది నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు గుజరాత్ లో జరగబోయే మూడవ జాతీయ స్థాయి గ్రాప్లింగ్ కుస్తీ పోటీలు పాల్గొనన్నట్లు తెలిపారు.

అక్రమార్కుల అవినీతిపై ఏసీబీ అధికారులు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-పులివెందుల: పులి వెందుల ప్రాంతంలో అవినీతి అక్రమార్కు లపై అవినీతి నిరోధకశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కాంగ్రెస్‌పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ కార్యాల యంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిన్న మొన్నటిదాకా సాదాసీ దాగా వ్యవహరించిన రియల్టర్లు అధి కారుల అండదండలతో నేటి కోట్లకు పడగెత్తారన్నారు. అక్రమ మార్గం ద్వారా సంపాదించిన సొమ్ముతో విలాసవం తమైన జీవనం సాగిస్తున్నారన్నారు. అలాగే పులివెందుల ప్రాంతంలో కొంత మంది పెద్ద ఎత్తున భూదందా సాగించినట్లు తమ వద్ద ఆధారాలున్నా యన్నారు. ఇంత వరకు అడ్డుఅదుపు లేకుండా బినామీల పేర్లపై కొనుగోలు చేసి పబ్బం గడుపుకుంటున్న అక్రమా స్తులను కూడా స్వాధీనం చేసుకునేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలా అక్రమం గా సంపాదించిన సొమ్ముతో ఓ వీఆర్వో కడపలో నాలుగు అపార్టు మెంటులు ఉన్నాయని ఆరోపించారు. ఓ సర్వేయర్ కూడా అక్రమార్జనతో ముద్దనూరు సమీపంలో ఫామ్ హౌస్ ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. పులివెందుల రింగ్‌రోడ్డు చుట్టూ చాలా ప్రాంతాలల్లో అక్రమ లేఔట్‌లు ఉన్నాయన్నారు. ఈ అక్రమాలన్నిటిపై జిల్లా సర్వోన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తిరుపాల్‌రెడ్డి, శ్రీకాంత్, మహేంద్ర, బాసా పాల్గొన్నారు.

ఒంటిమిట్ట క్షేత్రంలో అఖండ హరినామ నామ సంకీర్తన నిర్వహించాలి

అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయ శంకర స్వామి

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : శ్రీ కోదండరామ స్వామి ఆలయ సమీపంలోని దుర్గమ్మ గుడిలో సోమవారం భజన కళాకారులచే కడప అన్నమయ్య జిల్లాల భజన గురువులచే (కోలాటం, చెక్కభజన తాళం భజన) సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీశ్రీశ్రీ విజయ శంకర స్వామి భజన గురువులను ఉద్దేశించి మాట్లాడుతూ కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించే విధంగా కడప జిల్లా శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం నందు అఖండ హరినామ సంకీర్తన నిర్వహించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు అధికారులు ను ఈ సందర్భంగా స్వామీజీ కోరారు. కళాకారులకు భజన బృంద జట్టు నాయకుడికి సన్మాన కార్యక్రమం, సీనియర్ భజన గురువులకు గౌరవ వేతనం పది వెలు ఇవ్వాలని కోరారు. ప్రతిరోజు 12 భజన బృందాలకు భజన చేసే అవకాశం కల్పించాలని 24 గంటలు అఖండనామ సంకీర్తనతో ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామాలయం స్వామి ఎదుట హరి రామనామ సంకీర్తన జరగాలన్నారు. భజన బృందాలకు రాను పోను రవాణా చార్జీలు వసతి కల్పన ఏర్పాటు చేయాలన్నారు. కలియుగంలో నామ సంకీర్తనతోనే మోక్షం సిద్ధిస్తుందని అన్నారు. గ్రామాలలో ప్రతి గుడి నందు భజన కార్యక్రమం జరగాలంటే భజన కళాకారులతోనే అది సాధ్యమవుతుందని అన్నారు. అక్టోబర్ 19 తారీఖున ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో పదివేల మంది కళాకారులచే 24 గంటలు హరి రామనామ సంకీర్తన తో పాటు కోలాటం, చెక్కభజన, బుర్రకథ, హరికథ, జానపద నృత్యం, కూచిపూడి, తాళం భజనల తోపాటు వేద కళాకారులు ప్రదర్శన నిర్వహించాలనీ స్వామీజీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు కు చెందిన సాంస్కృతిక కళల పరిశోధకులు డాక్టర్ మోలే రామమోహన్ రెడ్డి (కడప జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు), లక్కిరెడ్డిపల్లి కు చెందిన రంగస్థల కళాకారుడు, మాస్టర్ భజన గురువు తుమ్మల హరినాథ్, కడప జిల్లా అన్నమయ్య కలాపీఠం కోఆర్డినేటర్లు నరసయ్య, సాంబయ్య, భజన గురువులు సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజ సుబ్బరాయుడు, తదితరులు ఈ సమావేశంలో 16 మండలాల భజన గురువులు పాల్గొన్నారు. అక్టోబర్ 19 ఉదయం 11 గంటల నుంచి 20 తేది ఉదయం 11 గంటల వరకు అఖండ హరినామ సంకీర్తనను నిర్వహించేందుకు అనుమతినివ్వాలని వినతి పత్రాన్ని శ్రీ కోదండరామస్వామి టిటిడి దేవాలయ సిబ్బందికి స్వామీజీ భజన గురువులు అందించారు.

వర్షపు నీటితో ఇబ్బందులు

ఎంపీ అవినాష్ హామీ నెరవేరేనా ?- మురుగుకాలువల నిర్మాణం ఎప్పుడు ?- దెబ్బతింటున్న జాతీయ రహదారి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగా రూ.కోట్లు విలువ చేసే జాతీయ రహదారి దెబ్బతినే ప్రమాదం నెలకొంది. పారిశ్రామిక ప్రాంతంగా ఖ్యాతి గడించిన ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలో రూ.33కోట్లతో జాతీయ రహదారిగా విస్తరించిన సంగతి తెలిసిందే. అయితే కడప రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా మురుగుకాలువలు నిర్మించాల్సి ఉండగా వాటి ఊసే లేకుండా రహదారి నిర్మించారు. నాటి నుండి వర్షాలు కురుస్తున్న సమయంలో రోడ్డుకు ఇరువైపులా వర్షపునీరు సమృద్ధిగా చేరి చెరువులను తలపింపచేస్తోంది. మురుగుకాలువలు లేకపోవడంతో ఈ నీరు ఎటూ పోయేందుకు వీలు లేదు. ఫలితంగా ప్రజలు నానా అగచాట్లు పడాల్సి వస్తోంది. పాదాచారులు, ద్విచక్రవాహనదారులు వెళుతున్న సమయంలో భారీ వాహనాలు నీటిని చిమ్ముకుంటూ వెళుతుండడంతో బురదనీరు వారిపై వెదజల్లబడుతోంది.

రోడ్డు దెబ్బతినే ప్రమాదం: రూ.కోట్లు వెచ్చించి నిర్మిం చిన జాతీయ రహదారి దెబ్బతినేందుకు వర్షపునీరు కారణం అవుతోంది. రోజుల తరబడి నీరు నిలిచి ఉండడంతో రోడ్డు బీటలు వారుతోంది. ఇప్పటికే అక్కడక్కడ దెబ్బతిన్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఏళ్ల తరబడి నాణ్యతతో నిలవాల్సిన రహదారి వర్షపునీటి నిల్వ కారణంగా దెబ్బతిని ప్రజాధనం దుర్వినియోగం అయ్యే ప్రమాదం నెలకొంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు గ్రహించాల్సి ఉంది.

టెండర్లతో సరి: స్థానిక నాలుగురోడ్ల కూడలి నుండి కడప రోడ్డు చర్చి ఎదురుగా ఉన్న సంపు వరకు (సంపు వైపు) మురుగుకాలువ నిర్మాణానికి రూ.24.54 లక్షల వ్యయంతో టెండర్ల ప్రక్రియ పూర్తయినప్పటికీ సదరు కాంట్రాక్టు సంస్థ ఏ కారణం చేతనో పనులు చేపట్టడం లేదు.పనులపై కాంట్రాక్టు సంస్థ విముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. టెండర్ల సమయంలోని డిపాజిట్ మొత్తాన్ని సైతం వదులుకునేందుకు సదరు సంస్థ సిద్ధపడినట్లు తెలుస్తోంది.

ఎంపీ అవినాష్ హామీ నెరవేరేనా : కడప రోడ్డు మురుగుకాలువల నిర్మాణానికి సంబందించి ఎంపీ తన పార్లమెంటు కోటా నిధుల నుండి కొంత మొత్తాన్ని మంజూరు చేసేందుకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సుముఖత వ్యక్తం చేయడం తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి కోరిక మేరకు నిధులను విడుదల చేయిస్తానని ఆ మేరకు కడప రోడ్డులో మురుగుకాలు వల నిర్మాణం పూర్తి అవుతుందని హామీ ఇచ్చి ఉన్నారు. ఈ నెల 8న ఎర్రగుంట్లలో జరిగిన పలు కార్యక్రమాల లో పాల్గొన్న ఎంపీ ఆ మేరకు ఇచ్చిన హామీ ఎప్పటికి ఆచరణలోకి వస్తుందోనని పురప్రజలు ఎదురుచూస్తు న్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆ లోపు ఈ పనులు సాధ్యమవుతాయో లేదో అన్న సం దేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో కడప రోడ్డు జలమయం కావడంతో ఎంపీ హామీపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఎంపీ అవినాష్ రెడ్డి స్పందించి వెంటనే నిధుల విడుదలకు మార్గం సుగుమం చేయాలని పట్టణ ప్రజలు ముఖ్యంగా కడప రోడ్డు ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

దీన్‌దయాల్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ సెప్టెంబర్ 25, 1916 వ తేదీన జన్మించారు. చిన్నతనం నుండి కూడా చాలా తెలివైన విద్యార్థి. విద్యాభ్యాసం అంతా కూడా మొదటి ర్యాంకులోనే సాధించాడు. బ్రిటీష్ వాళ్ళని ఎదిరిస్తూ స్వాతంత్ర పోరాటంలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్నాడు. భారతదేశానికి ఒక ఉన్నతమైనటువంటి విలువలను అందించాలని ఉద్దేశంతో స్వాతంత్ర అనంతరం కూడా పోరాటం చేయవలసి వచ్చింది. అందులో భాగంగా 1965లో ఏకాత్మత మనవతావాదం సిద్ధాంతం రూపొందించారు. భారతీయ జనసంఘంలో కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా వివిధ హొదాల్లో పనిచేశాడు. ప్రతి ఒక్క కార్యకర్త దీన్ దయాలు ఉపాధ్యాయుని ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నత విలువలతో ముందుకు సాగాలని బిజెపి బద్వేల్ అసెంబ్లీ కన్వీనర్ ఉట్టి శ్రీనివాసులు పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పందరి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి దంతిక పీరయ్య, బిజెపి మండల కార్యదర్శి జింక బాలకృష్ణ, బిజెపి నాయకుడు జగన్ తదితర మహిళా నాయకురాల్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా




ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి: ఎస్పీ

విశాలాంధ్ర -కడప : జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ బారిన పడ్డ బాధితులు ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి సూచించారు. ప్రజలకు సైబర్ క్రైమ్ కు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్ లైన్ వెబ్ సైట్ www.cybercrime.gov.in ద్వారా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయొచ్చని ప్రజలకు జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ సూచించారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధి లోని స్థానిక 8వ వార్డులోని పెద్ద గుంతలో జరుగుతున్న రోడ్డు మరియు డ్రైనేజి వస్తరణ పనులను మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి స్థానిక వార్డు కౌన్సిలర్ రాగుల శాంతితో కలిసి పరిశీలించారు. వార్డు ప్రజలు పలు ప్రధాన సమస్యలైన త్రాగునీరు, లైటింగ్ మరియు రోడ్లు, డ్రైనేజి విస్తరణ గురించి ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆ పనులను త్వరతలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజికి ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్ర మం లో వైకాపా నాయకులు పి.మాధవ, ఓబులేసు, హరి నారా యణ తో పాటు వార్డు వాలంటీర్లు, కాంట్రాక్టర్ సందీప్ పాల్గొన్నారు.

70 కుటుంబాలు వైసిపి నుంచి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం శివపురం సర్పంచ్ కొండా భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్ సీపీకి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో 70 కుటుంబాలు వైఎస్ఆర్ సీపీ నుండి టిడిపిలో చేరారు. పుట్టా వారికి టిడిపి కండవలేసి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి కడప పార్లమెంట్ ఇన్చార్జి లింగారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల పరిశీలన

విశాలాంధ్ర-పులివెందుల: వేంపల్లె వైఎస్సార్ గెస్ట్‌హౌస్ వెనుకవైపున ఉన్న లోతట్టు ప్రాంతాన్ని ఎంపీపీ లక్ష్మిగాయత్రి, జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, సర్పంచు శ్రీనివాసులు, అధికారులు సోమవారం పరిశీలించారు. కాగా వర్షం వస్తే నీరు మోకాలిలోతు ఉంటుందని, దీని వల్ల తాము అనేక విధాలుగా కష్టపడుతున్నామంటూ ఆ ప్రాంత వాసులు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి విన్నవించారు. ఈ నేపధ్యంలో అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు వారు ఆ ప్రాంతమంతా కలియదిరిగారు. అక్కడ నిలిచివున్న నీటిని ఎత్తిపోయాల్సిందిగా వారు సిబ్బందికి ఆదేశించారు. నీరునిల్వ లేకుండా ఉండేలా ఆ ప్రాంతాన్ని చదును చేసేందుకు అవసరమైన అంచనా నివేదికలు సిద్దంచేయాలని వారు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఆది కసిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, బ్రహ్మ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బాస్కెట్ బాల్ పురుషుల జట్టుకు కేఎస్ఆర్ఎం విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పశ్చిమ గోదావరి జిల్లా (మార్టేరు) లో ఈ నెల 29 నుండి అక్టోబర్ 02 వ తేదీ వరకూ జరగనున్న 9 వ ఛాంపియన్ షిప్ బాస్కెట్ బాల్ పోటీలకు కడప జిల్లా బాస్కెట్ బాల్ క్రీడా ప్రాంగణంలో జరిగిన ఎంపికలకు వై ఎస్ అర్ జిల్లా జట్టు తరపున తమ కళాశాలలో బీ టెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న విధ్యార్థులు ఈడిగ సూర్య ప్రకాష్ (సి.ఎస్.ఈ), గరిగేని హరి కృష్ణ (ఈ. ఈ.ఈ) ఎంపికైనట్లు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి. ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలమేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) ఎంపికైన విద్యార్థులను ఉద్దశించి చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్రమంలో కళాశాల అడ్మనిస్ట్రేటివ్ మేనేజర్ పీ.ప్రేమ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ వంశీ నాయక్, నారాయణ పాల్గోన్నారు.

'బాబు'తో నేను పోస్టుకార్డులు
హనుమనగుత్తిలో నిరసన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని హనుమనగుత్తి గ్రామంలో విపక్ష టీడీపీ శ్రేణులు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రిమాండును నిరసిస్తూ ఉద్యమంలో భాగంగా సోమవారం బాబుతో నేను పోస్టుకార్డుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలలో విలువలు పాటిస్తూ ప్రజాపాలన అందించిన చంద్రబాబుపై రాజకీయ కక్ష సాధింపులో భాగంగా అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదన్న నగ్నసత్యాన్ని వైసీపీ నేతలు గ్రహించాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రామమోహన్‌రెడ్డితో పాటు పలువురు శ్రేణులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ఆందోళన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చెప్పి విజయవాడకు వెళ్లిన అంగన్వాడీలపై నిర్బంధాన్ని, అరెస్టును నిరసిస్తూ సోమవారం కడప కలెక్టరేట్ వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్.నాగసుబ్బారెడ్డి, బి.మనోహర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పోలీసుల ద్వారా అంగన్వాడి వర్కర్లకు నోటీసులు ఇచ్చి, బెదిరించి, అరెస్టు చేయడం దుర్మార్గమని తెలిపారు. అధికారం రాకముందు ఒక మాట అధికారం కు వచ్చి నాక ఒక మాట మాట్లాడడం దారుణం అని తెలిపారు. తెలంగాణ కన్నా ఒక వేయి ఎక్కువ ఇస్తామని చెప్పి ఈరోజు మన అంగన్వాడీలకు 2000 రూపాయలు తక్కువ ఇస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తున్న వారిని దుర్మార్గంగా అరెస్టు చేయడం ఘోరమని తెలిపారు. అంగన్వాడీలకు సమానమైన పనికి సమాన వేతనం ఇచ్చి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. యాపుల పేరుతో అత్యధిక పని ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్ల సమస్యల తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బాదుల్లా, ఉదయ్ పవన్, పద్మా దీప సునీత, యశోద, శాంతి వెంగమాంబా, సుకుమారి, లక్ష్మీదేవి, జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ లీడర్స్, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగన్ పాలనలో వారంలోపే బీమా విడుదల

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్ పాలనలో వారం రోజుల లోపే వైఎస్సార్ బీమా సొమ్ము విడుదలవుతోందని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి వెల్లడించారు. పట్టణ పరిధిలో ఇటీవలకాలంలో పెద్దక్క అను మహిళా వ్యాపారి విద్యుదాఘాతంతో మృతి చెందారు. ఈ క్రమంలో ఆమెకు వైఎస్సార్ బీమా పథకం కింద రూ.5లక్షల సొమ్మును సోమవారం ఆమె కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇలాంటి బీమా సొమ్ము దక్కాలంటే నెలల తరబడి ఎదురుచూడాల్సి వస్తుండేదన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవన్నారు. వారం రోజుల లోపే బీమా సొమ్ము సంబంధిత బాధిత కుటుంబాలకు అందజేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టరు హోలు గంగాధరరెడ్డి, వార్డు కౌన్సిలరు బాబయ్య, సలీమా, వైసీపీ నాయకులు వెంకటసుబ్బయ్య, వీరా, అంకాలమ్మగుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, రంగాపురం మధు, కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, ఖాదర్, మల్లికార్జునరెడ్డి, రవి, కో ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, సంపత్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు జిల్లాకు రాక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఈ నెల 26వ తేదీన జిల్లాకు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన రాష్ట్ర ముఖ్య నేతలు రానున్నారని కాం గ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతం రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. 2024 లో రాబోయే సార్వత్రిక ఎన్నికలకు జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులను సంసిద్ధం చేయడానికి ఏ విధంగా పార్టీని బలోపేతం చేయాలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాయల సీమ జిల్లాల ఇన్చార్జ్ జంగా గౌతమ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ మాజీ రాజ్యసభ సభ్యులు నర్రెడ్డి తులసి రెడ్డి హాజరవుతారని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అసెంబ్లీ కన్వీనర్లు, కమిటీ సభ్యులను ఉద్దేశించి వారు మాట్లాడ తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, శివ, చంద్ర, కార్మిక విభాగం కమలాపురం అసెంబ్లీ అధ్యక్షుడు అశోక్ రావు పాల్గొన్నారు.

గజవాహనంపై శ్రీరంగనాథస్వామి

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో సోమవారం శ్రీరంగనాథస్వామి గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీరంగనాథస్వామి నూలుపూజ ఉత్సవాల ల్లో భాగంగా ఏడో రోజు స్వామి వారు శ్రీదేవి, భూదేవి సమేతుడై భక్తుల పూజలు అం దుకున్నారు. భక్తాలు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకచించారు.

ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం 4వ వార్డు పరిధిలో సోమవారం గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఆ వార్డు కౌన్సిలరు పార్నపల్లె కిశోర్ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమను నెలకొల్పారు. ఏడు రోజుల పాటు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారిని నిమజ్జనం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. డిజె సాంగ్స్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వినాయకుడి లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో జంజాల మహేష్ ఆధ్వర్యంలో గాంధీ నగర్ యూత్ రూ.1.03,000లకు లడ్డును దక్కించుకున్నారు. వేడుకలకు సహకరించిన అందరకీ కిశోర్ అభినందనలు తెలిపారు.

ఆహా క్యాంటీన్ ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో చేయూత లబ్దిదారురాలు ఆది లక్షుమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్‌ను సోమవారం వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనో హర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రసాద్‌లు ప్రారంభించారు. అలాగే అర్బన్ మార్కెట్ నందు స్వయం సహాయక సంఘం సభ్యులు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తు లు కూడా వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు ముఖ్యమంత్రి జగన్ అన్ని విధాలా తోడ్పాటును అందిస్తు న్నారన్నారు. మహిళా సాదికారత లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ప్రతి మహిళా ఆర్థిక ప్రగతిని సాధించాలన్నదే జగన్ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, పౌర సరఫరాలశాఖ డైరెక్టరు హోలు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలరు పార్నపల్లె కిశోర్, మెప్మా అధికారి గంగులయ్య, సిబ్బంది సీవోలు నాగమునెప్పనాయుడు, నాగన్న, ఆర్పీలు, సభ్యులు పాల్గొన్నారు.

రామచంద్రారెడ్డికి ఘన నివాళి

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం ముద్దప్పగారిపల్లెకు చెందిన మూలంరెడ్డి రామచంద్రారెడ్డి భౌతికకాయానికి సోమవారం పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఘన నివాళులు అర్పించారు. రామచంద్రారెడ్డి సోమవారం గుండెపోటుతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న తులసిరెడ్డి ముద్దప్పగారిపల్లెకు వెళ్లి రామచంద్రారెడ్డి భౌతికకాయం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. రామచంద్రారెడ్డి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని తులసిరెడ్డి ఆకాంక్షించారు. రామచంద్రారెడ్డికి నివాళులు అర్పించిన ఆరిలో ధ్రువకుమార్‌రెడ్డి, వినయ్, ఉత్తన్న, అమర్‌నాథరెడ్డి తదితరులు ఉన్నారు.

ఒంటిమిట్టకు చేరుకున్న ఉడిపి లక్ష్మీపతి స్వామి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : 2016 నుంచి కాలినడకన దేశాటన ప్రారంభించిన స్వామి. ప్రస్తుతం 76 సంవత్సరాల వయసులోనూ ఆరోగ్యంగా రోజు 30 కిలోమీటర్లు చొప్పున కాలినడకన ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించుచున్నాను అన్నారు. తన యాత్రకు హిందూ సనాతన ధర్మ పాదయాత్రగా పేరు పెట్టుకున్నామని లక్ష్మీపతి స్వామి అన్నారు. ఆధ్యాత్మిక మార్గము లో నడుస్తున్న తనకు దేవుడే దారి చూపుతాడని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళ నాడు, తెలంగాణ రాష్ట్రాలలో ముఖ్య దేవాలయాలను దర్శించుకున్నామన్న లక్ష్మీపతి స్వామి తెలిపారు.

చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ మున్సిపల్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్ నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు, నంద్యాలకు చెందిన మౌలానా ముస్తాక్‌అహ్మద్ ఆధ్వ ర్యంలో పట్టణంలోని ఖాజీలు, మౌలీలు, మసీదుల పేష్మంలు, పట్టణ ముస్లిం మతపెద్దలతో సమావేశం నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన తెలిపారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు విడుదల కొరకు మరియు ఆయన ఆయురా యోగ్యా లతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఆయన బయటికి వచ్చి మళ్లి ఆంధ్ర ప్రదేష్ ముఖ్యమంత్రి కావాలని అల్లాహ్ ను ప్రార్థిస్తూ దువా చేశారు. చంద్రబాబుకు ఆ అల్లాహ్ దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నట్లు వారు తెలిపారు.

నర్సస్ అసోసియేషన్‌కు సభ్యత్వం చెలించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జనరల్ ఆసుపత్రిలో హెడ్ నర్సస్‌గా పనిచేస్తున్న ఎన్. గౌరీ, జె. జ్యోతి దగ్గర మాత్రమే సభ్యత్వం కట్టి రశీదు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 20వ తేదీన పాత హాస్పిటల్, విజయవాడ నందు ఎన్.గౌరీ, జే.జ్యోతిలను కడప జిల్లా కమిటీ సభ్యులుగా నియమించటం జరిగింది. ప్రభుత్వ అధికారుల ఆదేశాలు మేరకే మా దగ్గర సభ్యత్వం కట్టి రశీదు పొందాలని కోరారు. కొంత మంది ఇతరులు డబ్బులు రాబడుతున్నారని జాగ్రత్తగా ఉండాలన్నారు. నేడు సాయంత్రం 6 గంటలకు కడప ఏపీ ఎన్జీవో హోమ్‌లో సమావేశం ఏర్పాటు చేశామని రాష్ట్ర ప్రభుత్వ నర్సస్ అసోసియేషన్ ఈ నెల 30వతేదీ లోపే సభ్యత్వం కట్టాలన్నారు. కావున కడప జిల్లా నర్సస్ అందరూ జ్యోతి, గౌరీ హెడ్ నర్సస్ దగ్గర పేరు నమోదు చేసుకొని సభ్యత్వం చేయించుకోవలని కోరారు. మంగళవారము సాయంత్రం 6 గంటలకు ఏపీ ఎన్జీవో హోం నందు కడప జిల్లా నర్సస్ అందరూ తప్పక హాజరు కావాల్సిందిగా కోరడమైనది.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర - వల్లూరు : 18 సంవత్సరాల నిండకుండా చిన్న వయసులో బాల్య విహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఏపిఎం ఎస్తేరు రాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వెలు గు కార్యాలయంలో ఈసీ సమావేశం ఏర్పాటు చేసుకొని సంఘా ల బలోపేతం సంస్థ గత నిర్మాణం, బ్యాంకు లింకేజ్, శ్రీనిధిలో తీసుకున్న లోన్స్ పై వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ బాల్య వివాహాలు జరగడం వల్ల అనర్ధాలు ఏర్పడుతు న్నాయని చిన్న వయసులో వివాహం జరగడం వల్ల అమ్మాయిలు రక్తహీనతకు గురి కావడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి అన్నారు. బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన చైల్డ్ హెల్ప్ లైన్ కు కాల్ చేసి వివరాలు తెలపాలన్నారు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్1098 ఈ కార్యక్రమంలో సీసీలు ,అకౌంటెంట్, ఎల్ సి సి లు , ఎమ్మెస్ ఈసీ, ఎమ్మెస్ ఓబిలు పాల్గొన్నారు.

ఉర్దూ అకాడమీ చైర్మన్, డైరెక్టర్ ను తొలగించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉర్దూ అకాడమీలో కరెంట్ అకౌంట్ లో ఉన్న 38 లక్షల రూపాయలను ఉన్నతాధికారుల ఆమోదం లేకుండానే ఖర్చు చేసిన ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహమ్మద్ , డైరెక్టర్ అయూబ్ హుస్సేన్ పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ముస్లిం ఫెడరేషన్ చైర్మన్ షేక్ దస్తగిరి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఉర్దూ అకాడమీకి నిధుల కొరత ఉందని ఉర్దూ అకాడమీ కంప్యూటర్ కేంద్రాలకు సరైన సమయంలో అద్దెలు కూడా చెల్లించని పరిస్థితి ఉండగా అయూబ్ హుస్సేన్ అప్పటి చైర్మన్ నదీమ్ అహ్మద్ అండతో నిధులను గోల్ మాల్ చేశారని వారు ఆరోపించారు దీనిపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ మరియు డైరెక్టర్ ప్రభుత్వం వద్ద నుండి హెచ్.ఆర్.ఏ తీసుకుంటూ ఉర్దూ అకాడమీ కార్యాలయంలోనే నివాసం ఉండడం ఏమిటని ఉద్యోగులు తమకు జీతాలు పెంచమని కనీసం పే స్కేల్ ఇవ్వమని ఉర్దూ అకాడమీ ఉద్యోగస్తులు పలుమార్లు తమ యూనియన్ ఆధ్వర్యంలో మంత్రులకు మొర పెట్టుకున్న స్పందించకపోవడం దారుణమని అన్నారు. యూనియన్ నాయకులు తమ బాధలు చెప్పుకోవడానికి మంత్రులను కలవటం జీర్ణించుకోలేక యూనియన్ నాయకులపై అవినీతి ఆరోపణలు చేయటం సిగ్గుచేటన్నారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ మరియు డైరెక్టర్లు ఉద్యోగస్తులను ఆదుకోకుండా వారిని బెదిరించే స్థాయికి దిగజారారని ఉద్యోగస్తులను బెదిరించే ధోరణిలో సరికాదన్నారు. ఇది ఇలాగే కొనసాగితే ముస్లిం ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ అకాడమీ కార్యాలయాన్ని ముట్టడికి పిలుపిస్తామని హెచ్చరించారు. 25 సంవత్సరాలు నుండి ఉర్దూ అకాడమీలో చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు జీతాలు పెంచకుండా ప్రభుత్వం ఆటలాడుకుంటుందని ఉర్దూ అకాడమీ ఉద్యోగస్తులు ఒక పూట తిని ఒక పూట పస్తులుండి ఉద్యోగాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్ స్పందించి వారిని వెంటనే ఆదుకోవాలని ఉద్యోగస్తులకు అండగా నిలవాలన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్సెట్ రికవరీ బ్రాంచ్

డి.నం. 2-3, రాజా బిల్డింగ్, ఎస్.ఆర్. రోడ్, బెంగళూరు-560 002, ఇ-మెయిల్:ubin0555991@unionbankofindia.bank
సంప్రదించు నం: 8369255990

అనుబంధం-4-ఎ

[సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడుము]

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 ప్రకారం హామీగా పెట్టిన స్థిర ఆస్తుల విక్రయానికి 15 రోజుల నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6) తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకపు నోటీసు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్సెట్ రికవరీ బ్రాంచ్, బెంగళూరు సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకోబడినదైన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టుపెట్టిన/చార్జి చేయబడిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తిని, సంబంధిత రుణగ్రహీతల నుంచి బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయిపడిన మొత్తాన్ని ఈ దిగువ తెలిపిన విధంగా భవిష్యత్తు వడ్డీ మరియు లీగల్ ఇతర ఖర్చులతో కలిసి తిరిగి రాబట్టుటకు 'ఎక్కడ ఉన్నది ఉన్నట్లు', 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'అక్కడ ఉన్నది ఏమైనా' ప్రాతిపదికపై తేదీ: 13.10.2023, ఉదయం 11.00 గం. నుంచి 4:00 గం. వరకు బహిరంగ ఇ-వేలం ద్వారా సెక్యూరిటీ క్రెడిటార్ విక్రయించెదరని ప్రత్యేకించి ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. ఆస్తి యొక్క రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఇఎండి) మరియు ఆస్తి యొక్క వివరాలు మొదలైనవి ఈ కింద వివరించడమైనది.

క్రమ సంఖ్య	రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు చిరునామా	ఆస్తి యొక్క వివరాలు	బకాయి మొత్తం	రిజర్వు ధర	ఇఎండి మొత్తం
1	1. ఎం/ఎస్ కంఫర్ట్ హోమ్స్ ఇన్ (బెంగళూరు) ప్రైవేట్ లిమిటెడ్, నం. 1, 2వ అంతస్తు, బిఎంటిసి కాంప్లెక్స్, ఐటిపిఎల్ వైట్ ఫీల్డ్ టిటిఎంసి, బెంగళూరు - 560071. 2. శ్రీ శ్రీనివాసులు (హామీదారు) నం.39/542, రామ టెంపుల్ రోడ్, అరవింద నగర్, వైఎస్ నగర్, కడప, ఆంధ్ర ప్రదేశ్ - 516001.	ఆంధ్రప్రదేశ్-516001, కడప, వైఎస్ నగర్, అరవిందనగర్, రామా టెంపుల్ రోడ్, సర్వే నం.: 863/3 నందు డోర్ నం.: 39/542 ఆధారంగా ఉన్న ఆస్తి యావత్తు.4356 చదరపు అడుగుల కొలత. హద్దులు: తూర్పు: రామా టెంపుల్ రోడ్డు, పడమర: నాగిరెడ్డి ఆస్తి, ఉత్తరం: సర్వే నం.: 863/3 యొక్క మిగిలిన ఆస్తి, దక్షిణం: రాజ్యలక్ష్మి ఆస్తి.	31.08.2023 నాటికి రూ.3,13,36,860.60 (మూడు కోట్ల పదమూడు లక్షల ముప్పైఆరు వేల ఎనిమిది వందల అరవై రూపాయల అరవై పైసలు మాత్రమే)	రూ. 1,60,03,000 (ఒక కోటి అరవై లక్షల మూడు వేల రూపాయలు మాత్రమే)	రూ.16,00,300 (పదహారు లక్షల మూడు వందల రూపాయలు మాత్రమే)
2	1. ఎం/ఎస్ కంఫర్ట్ హోమ్స్ ఇన్ (బెంగళూరు) ప్రైవేట్ లిమిటెడ్, నం. 1, 2వ అంతస్తు, బిఎంటిసి కాంప్లెక్స్, ఐటిపిఎల్ వైట్ ఫీల్డ్ టిటిఎంసి, బెంగళూరు - 560071. 2. శ్రీ శ్రీనివాసులు (హామీదారు) నం.39/542, రామ టెంపుల్ రోడ్, అరవింద నగర్, వైఎస్ నగర్, కడప, ఆంధ్ర ప్రదేశ్ - 516001.	ఆంధ్రప్రదేశ్-516001, కడప, వైఎస్ నగర్, అరవిందనగర్, రామా టెంపుల్ రోడ్, పక్క డోర్ నం: 39/542, సర్వే నం.: 863/3, కొత్త నం: ఇ-06-734 ఆధారంగా ఉన్న ఆస్తి యావత్తు.2178 చదరపు అడుగుల కొలత. హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: నాగిరెడ్డి సుబ్బమ్మ మరియు ఇతరుల స్థలం, ఉత్తరం: డోర్ నం.4/543, జయరామిరెడ్డి ఇల్లు, దక్షిణం: డోర్ నం.4/542.	31.08.2023 నాటికి రూ.3,13,36,860.60 (మూడు కోట్ల పదమూడు లక్షల ముప్పైఆరు వేల ఎనిమిది వందల అరవై రూపాయల అరవై పైసలు మాత్రమే)	రూ. 65,87,000 (అరవై ఐదు లక్షల ఎనభై ఏడువేల రూపాయలు మాత్రమే)	రూ.6,58,700 (ఆరు లక్షల యాభై ఎనిమిది వేలఏడువందల రూపాయలు మాత్రమే)
3	1. ఎం/ఎస్ కంఫర్ట్ హోమ్స్ ఇన్ (బెంగళూరు) ప్రైవేట్ లిమిటెడ్, నం. 1, 2వ అంతస్తు, బిఎంటిసి కాంప్లెక్స్, ఐటిపిఎల్ వైట్ ఫీల్డ్ టిటిఎంసి, బెంగళూరు - 560071. 2. శ్రీ శ్రీనివాసులు (హామీదారు) నం.39/542, రామ టెంపుల్ రోడ్, అరవింద నగర్, వైఎస్ నగర్, కడప, ఆంధ్ర ప్రదేశ్ - 516001.	ఆంధ్రప్రదేశ్-516115, వైఎస్ఆర్ జిల్లా, రాజంపేట్ నగర్, సంతోష్‌నగర్, రైల్వేస్టేషన్ రోడ్డు, సమద్ థియేటర్ దగ్గర, డోర్ నం.6/445-1-డి పక్కన, సర్వే నం: 832/3 మరియు 832/2 ఆధారంగా ఉన్న ఆస్తి యావత్తు. 3267 చదరపు అడుగుల కొలత. హద్దులు: తూర్పు: ప్లాట్ నం.19, పడమర: ప్లాట్ నం.17, ఉత్తరం: కె వెంకటేశ్వర్లు ఇల్లు, దక్షిణం: రోడ్డు.	31.08.2023 నాటికి రూ.3,13,36,860.60 (మూడు కోట్ల పదమూడు లక్షల ముప్పైఆరు వేల ఎనిమిది వందల అరవై రూపాయల అరవై పైసలు మాత్రమే)	రూ. 1,03,43,000 (ఒక కోటి మూడు లక్షల నలభై మూడువేల రూపాయలు మాత్రమే)	రూ.10,34,300.00 (పది లక్షల ముప్పైనాలుగు వేల మూడు వందల రూపాయలు మాత్రమే)

పైన పేర్కొన్న ఆస్తులు "ఆన్‌లైన్" ద్వారా విక్రయించబడతాయి. ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్ పోర్టల్/వెబ్‌సైట్ www.mstcecommerce.com ద్వారా పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడుతుంది.

ఉద్దేశించిన బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నంబర్ మరియు చెల్లుబాటు అయ్యే ఇమెయిల్:ఐడీని ఉపయోగించి https://www.mstcecommerce.com/ auctionhome/ibapi/index.jsp ద్వారా నమోదు చేసుకోవాలి. వారు ఇంకా కేవైసీ పత్రాలు మరియు బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఉద్దేశిత బిడ్డర్ ఆస్తి తనిఖీ కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసెట్ రికవరీబ్రాంచ్, బెంగళూరు బ్రాంచ్ మేనేజర్ (కాంటాక్ట్ నెం. 8369255990)ను సంప్రదించవచ్చు. మరియు వేలం వివరాలను నిర్ధారించడం కోసం పైన పేర్కొన్న వెబ్‌సైట్‌ను కూడా సందర్శించండి.

స్టాట్యూటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల విక్రయ నోటీసు

పైన పేర్కొన్న తేదీలో ఇ-వేలం విక్రయాన్ని నిర్వహించడంపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6), 9(1) కింద రుణగ్రహీతలు మరియు హామీదారులకు నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

2002 భద్రతా వడ్డీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క %ఐ/ఏ% 8(6) రూల్ 9(1)ని రుణగ్రహీతలు మరియు రుణం గురించి హామీదారులకు నోటీసుగా కూడా పరిగణించవచ్చు.

ప్రదేశము: బెంగళూరు
తేదీ: 26.09.2023

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వేను వంద శాతం పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష, వాహణమిత్ర, జగనన్నతోడు ఈకేవైసి, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోం దన్నారు. ఈనెల 30వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిం చడం జరుగుతుం దన్నారు. సచివాలయ ఆరోగ్య కార్య కర్తలు, ఎమ్ ఎల్ హెచ్ పిలు, ఆశా కార్యకర్తలు వాలంటీర్ల సహకారంతో ఇంటి ఇంటి సర్వే నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష టోకెన్ లు తప్పనిసరిగా పంపిణి చేయాలన్నారు. ఇంటింటి సర్వేలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు, గర్భిణీలు, బాలింతలు తగిన బరువు లేని పిల్లలను గుర్తించి వైద్య శిబిరానికి తరలించే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. వైద్యం కోసం ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వాసుపత్రులకు వెళ్లే విధంగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మానికి సంబంధించి వైద్యులు, సిబ్బంది, అధికారులు సమ న్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాల న్నారు. జగనన్న తోడు, వాహనమిత్ర, వైయ స్సార్ చేయూత ఈకేవైసీ నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాల న్నారు. ఈకేవైసి చేయించక పోతే తర్వాత లబ్ధిదారు లు ఆపథకా లకు అనర్హులవుతారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారా యణ, హౌసింగ్ పీడీ శివయ్య, డ్వామా పిడి మద్దిలేటి, సత్యనారాయణ పాల్గొన్నారు.

అడ్డూ అదుపు లేని అక్రమ వెంచర్లు
కన్వర్షన్‌తో సరి..పంచాయతీ అనుమతులు గాలికి

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రం పట్టణ పరిసర ప్రాంతాల్లో అక్రమ వెంచర్లు పుట్టగొడుల్లా పుట్టుకొస్తున్నాయి.నిబంధనలు భేఖాతారు చేస్తూ లే ఔట్ లేకుండా ప్లాట్ల విక్రయాలు జోరుగా సాగుతున్నా పట్టించుకున్న నాథుడే లేడు. గాలివీడు పట్టణంలో నగర నడిబొడ్డున ఓ ప్రవేటు పాఠశాల వద్ద దాదాపుగా ఎకరా పైన స్థలంలో అక్రమ వెంచర్లు అమ్మకాలకు ఉంచగా సగం ప్లాట్లు చేతులు మారినట్లుగా సమాచారం.ఇదే విషయంపై స్థానిక విఆర్వో రవీంద్రారెడ్డిని వివరణ కోరగా ఆ వెంచర్ కు ఎలాంటి అనుమతులు లేవన్నారు.కొద్దిసేపటి తర్వాత వారు కన్వర్షన్ రుసుము చెల్లించడానికి ట్రెజరీ కార్యాల యం వద్దకు వెళు తున్నారని చారవాణి ద్వారా సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.దీన్ని బట్టి చూస్తే అక్రమ వెంచర్ల విక్రయాలు ఎంత నిబంధనల మేరకు జరుగుతున్నాయో అర్ధం చేసుకోవచ్చు.మరీ ముఖ్యంగా వెంచర్ల ఏర్పాటులో అనుమతులు ఉన్నాయా? అని ఎవరైనా ప్రశ్నిస్తే వారు చెప్పే సమాధానం కన్వర్షన్ రుసుము చెల్లిస్తున్నాము (లేదా) చెల్లించబోతున్నాము అని,అయితే వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా మార్పిడి చేయించిన అనంతరం 33 అడుగుల వెడల్పుతో బీటీ రోడ్లు,సరిపడా కాల్వలు నిర్మించాల్సి ఉంటుంది.విద్యుత్ స్తంభాలను అమర్చి ,నీటి సరఫరా ఏర్పాటు చెయ్యాలి.లేఔట్ వేసే స్థలంలో పచ్చదనం కోసం మొక్కలు నాటడంతో పాటు 10 శాతం స్థలాన్ని గ్రామపంచాయతీలకు ఇవ్వాలి. లేవుట్ కోసం గ్రామపంచాయతీలకు దరఖాస్తు చేసుకుంటే పాలకవర్గ సభ్యులు తీర్మానం చేసి డిటిపీసీ కి పంపిస్తారు.సాంకేతిక పరిశీలన అనంతరం పంచాయ తీలు చివరిగా అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. వెంచర్ ఏర్పాటులో ఇంత వ్యవహారం వుందన్న విషయం గాలికొదిలేసిన అక్రమ లేవుట్ దారులు దర్జాగా క్రయవిక్రయాలు సాగిస్తున్నారు. మరోవైపు కన్వర్షన్ రుసుమును చెల్లించినట్లుగా అబూతకల్ప నలతో అక్రమ వెంచర్లను ఏర్పాటు చేసి కొనుగోలు దారులను బురిడీ కొట్టిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి లక్షల రూపాయలు అక్రమంగా దోచుకుంటున్నారు.ఇదే విషయమై ఆర్.ఐ బాలాజీని వివరణ కోరగా కన్వర్షన్ రుసుము చెల్లించలేదన్నారు. పంచాయతీ అనుమతులకు సంభందించి ఎంపిడిఓ శేఖర్ నాయక్ ను వివరణ కోరగా మండల వ్యాప్తంగా ఇంతవరకు ఒక్కరు కూడా అనుమతులు తీసుకోలేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ వెంచర్లకు అడ్డుకట్ట వెయ్యాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆదిత్య కళాశాలలో మొకరేట కంపెనీ సదస్సు

విశాలాంధ్ర -మదనపల్లి : పట్టణ సమీపం లోని పుంగనూరు రోడ్డు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో మోక్రటా బెంగళూరు రెండు రోజుల నైపుణ్య సదస్సు నిర్వహించబడినది. ఈ నైపుణ్య సదస్సులో మొకరేట బెంగళూరు డేటా యాక్సిస్ ఆఫ్ ఇండస్ట్రియల్ మల్టీ ఫంక్షన్ మీటర్ యూజింగ్ స్కాడ విద్యార్థులకు శిక్షణ కల్పించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పి వరప్రసాదరావు, డైరెక్టర్ ఆఫ్ మొకరేట బెంగళూరు వారు విద్యార్థులకు హార్డ్వేర్ టెక్నాలజీ పై దానివల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే సతీష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు హార్డ్వేర్ టెక్నాలజీని ఉపయోగించుకుని భవిష్యత్తులో ముందుకెళ్లాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్వోడీస్ కె.వి వరప్రసాద్,ఎల్.వేణుగోపాల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

కొండూరు శివరాజుకు ఘన నివాళులు

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని మదన గోపాలపురం గ్రామపంచాయతీలో కీర్తిశేషులు కొండూరు శివరాజు వారి వర్ధంతి వేడుకలను సోమవారం కొండూరు శరత్ కుమార్ రాజు పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కొండూరు శివరాజు వారి విగ్రహం వద్ద వారి సతీమణి కొండూరు కృష్ణవేణి మరియు కొండూరు శరత్ కుమార్ రాజు , కొండూరు జయదేవ రాజు, కొండూరు విశ్వనాథరాజు , వారి యొక్క కుటుంబ సభ్యులు అందరూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండూరు శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ కొండూరు శివ రాజు గారు చేసిన సేవలు గురించి వివరంగా చెప్పుతూ ఘన నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం తో పాటు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మధుబాబు, కుర్ర సుబ్బరాయుడు, సుధాకర్ యాదవ్, గంగయ్య , శ్రీనివాసులు, చరణ్, సురేష్, పాల్గొన్నారు.

విశేషంగా వినాయక విగ్రహాలవద్ద సంబరాలు.

విశాలాంధ్ర-పీలేరు: పట్టణంలో ప్రధాన వీధుల లో నెలకొల్పిన వినాయక విగ్రహాల వద్ద ఆయా విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో విన్నుత కార్యక్రమాలు సాంస్కృ తిక, కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగు తుంది. విగ్రహాల వద్ద నిత్య నైవేద్యం ,దీపారా ధన, పూజలు ,హోమాలు నిర్వహించడమే కాకుండా రాత్రి సమయంలో ఎంతో ఆహ్లాదకరంగా ఉత్సాహంగా ప్రజలు మమేకమై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చడంతో చిన్నారులు మహిళలు వీధి పెద్దలు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించు కార్యక్రమా లు వీనుల విందుగా ఉన్నాయి. అలాగే మూడవ రోజు ఐదవ రోజు ఏడవ రోజు లలో కొన్ని ప్రాంత విగ్రహాలు ఊరేగింపుగా నిమ జ్జానికి తీసుకెళ్లడం జరిగినది. అలాగే అన్నదాన కార్యక్రమాలు తీర్థ ప్రసాదాలు పానకం వంటి పానీయాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ఆనంద నగర్ లడ్డు వేలం రూ.32వేలు

విశాలాంధ్ర - సుండుపల్లి: మండల కేంద్రంలోని ఆనంద నగర్ లో వినాయక చవితి మండపం వద్ద ఏర్పాటుచేసిన లడ్డు వేలంలో వినాయకుని లడ్డు 32 వేల రూపా యలకు అరటికాయల వెంకట రమణ దక్కించుకున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. కలశం చెంబు షర్మిలమ్మ రూ.7 వెలు, నాగలక్ష్మి రూపాయి బిళ్ళ 3200, దేవుని మండపం వద్ద పెట్టిన చెరుకు గడలు కృష్ణ ప్రసాద్ 1600 రూపాయలకు భక్తులు పాడుకోవడం జరిగిందన్నారు.

రోడ్డు ప్రమాదంలో తమిళనాడు వాసికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి : రోడ్డు ప్రమాదంలో తమిళనాడు వాసి తీవ్రంగా గాయపడ్డ సంఘటన సోమవారం మొలకలచెరువు మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. తమిళనాడు రాష్ట్రం కంచికి చెందిన దక్షిణామూర్తి కుమారుడు కార్తీక్ 26, ములకలచెరువు మండలంలోని ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న స్నేహితుని వద్దకు బైకులో వస్తుండగా మార్గమధ్యంలోని బురకాయల కోట వద్ద ఆటో బైక్ ను ఢీకొనడంతో కార్తీక్ కాళ్లు, చేతులు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని 108 సిబ్బంది చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్ల సలహా మేరకు వెంటనే తిరుపతికి రెఫర్ చేశారు. కార్తీక్ కు సహాయకులు ఎవరూ లేకపోవడంతో కుటుంబీకులు వచ్చి తమిళనాడుకు తీసుకెళ్ళారు. కేసు దర్యాప్తులో ఉందని ములకలచెరువు ఎస్ఐ గాయత్రి తెలిపారు.

చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రానికి గ్రహణం పట్టింది

విశాలాంధ్ర-రామసముద్రం: తెలుగు దేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును స్కిల్స్ డెవలప్మెంట్ సంస్థ లో అక్రమా లు జరిగాయని నిరాధార మైన ఆరోపణలతో అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం వైసిపి ప్రభుత్వ నిరంకు శత్వానికి పరాకాష్ట అని తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన రామసముద్రం మండలంలో పర్యటిం చారు. స్థానిక చెక్ పోస్టో అంబేద్కర్ వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తెలుగుదేశం కార్య కర్తల సమావేశం నిర్వహించిన అనంతరం బస్టాండ్ కూడలిలో కార్యకర్తలతో కలిసి చంద్రబాబు అక్రమ అరెస్టులను నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన కక్ష సాధింపు చర్యల లో భాగంగా 74 ఏళ్ల పెద్దమనిషిని రిమాండుకు తరలించడం దుర్మార్గ మన్నారు. అనంతరం ఎస్సై చంద్రశేఖర్‌కు రిలే నిరాహార దీక్షల కోసం అనుమతి ఇవ్వాలని విజ్ఞాపన పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు యాదవ్ శ్రీనివాస నాయుడు మట్లవారిపల్లి కృష్ణమూర్తి బీసీ సెల్ వెంకటరమణ రమేష్ రెడ్డి నారాయణ జావిద్ చెంగారెడ్డి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ డిమాండ్లను పరిష్కరించాలి

విశాలాంధ్ర- మదనపల్లి : సీనియర్ సిటిజన్ల ప్రధానమైన డిమాండ్ ను ప్రభుత్వం పరిష్కరించాలని భారత దేశ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు బాదని ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్లో సమావేశం బొంబాయిలో నిర్వహించారని రాష్ట్ర సీనియర్ సిటి జనుల అధ్యక్షులు ముని గోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సీనియర్ సిటిసులకు తగిన హక్కులను ప్రభుత్వాలు కలరాస్తున్నాయని వాటిని తక్షణమే న్యాయబద్ధమైన చట్టాన్ని తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా రైల్వే కన్సెషన్ ను పునరుద్దించాలని వయోవృద్ధుల వేధింపు నిర్మూలన చట్టాన్ని తీసుకురావాలని సీనియర్ సిటిజెన్ల ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చొరవ చూపాలన్నారు.

ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ను సన్మానించిన ఎంపీపీ మేడా

విశాలాంధ్ర-నందలూరు :: మండలములోని టంగుటూరు గ్రామానికి చెందిన కంబాల కుంట లక్ష్మీ ప్రసన్న ఏపిపిఎస్సీలో మూడవ ర్యాంకు సాధించి చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. మండలానికి విచ్చేసిన డిప్యూటీ కలెక్టర్ సోమవారం మర్యాద పూర్వకంగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ, అన్నమయ్య జిల్లా వర్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్ లు ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌ని ఘనంగా సన్మానించి సత్కరిం చారు. లక్ష్మీ ప్రసన్న నందలూరు వాసే కాకుండా గతంలో టీపీ పురం పంచాయితీలో కార్యదర్శిగా విధులు నిర్వహించడం జరిగింది. లక్ష్మీ ప్రసన్నను ఆదర్శంగా తీసుకుని విద్యావంతులు ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ రాష్ట్ర బీసీ నాయకులు గోపినేని హిమగిరినాథ్ యాదవ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు చలపాటి నరసింహ శ్రేష్టి, ఓర్సు శ్రీనివాసులు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇస్లామిక్ పండితుల మృతదేహానికి నివాళులు అర్పించిన సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణానికి చెందిన ప్రముఖ ఇస్లామిక్ పండితులు, మతగురువు ఆలిమ్ నూరుల్లా మౌల్వి సాహెబ్ మృతి చెందిన విషయం తెలిసి చిత్తూర్ రోడ్డు లో ఉన్న మదరసా మైదా నంలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయ చోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు మైనారిటీ నాయకులతో కలిసి మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దీన్‌దయాల్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాళ్ 108వ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సోమవారం భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. పండిట్ దీన్ దయాళ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ పరంగా విలువైన సేవలు అందించారని కొనియాడారు. దేశ వ్యాప్తంగా స్థానికులలో చైతన్యం తీసుకువచ్చారు.ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దాస రాజు జయప్రకాష్ నారాయణ వర్మ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఊటుకూరు చలపతి, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బత్తల సుబ్రహ్మ ణ్యం, సుభవాని మల్లికార్జున, సీనియర్ నాయకులు పందేటి శంకర్ రాజు, గౌరీ కుమార్, తోట లక్ష్మీనారాయణ, జె వెంకటసుబ్బయ్య, ఎస్ శ్రీనివాసులు, తోట సుహాసిని, యామిని పాల్గొని నివాళులర్పించారు. తోట శ్రీనివాసులు స్వీట్లు పంచిపెట్టారు.

స్ఫూర్తిప్రదాత పండిట్ దీన్ దయాళ్

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేటలోని బిజెపి కార్యాల యంలో బిజెపి సిద్ధాంతకర్త ,అంతోదయ స్ఫూర్తి ప్రదాత ఆయన పండిట్ దీన్ దయాల్ ఉపా ధ్యాయ జయంతి సందర్భం గా సోమవారం ఆయన చిత్రపటానికి పుష్పాం జలి సమర్పించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నంద్యాల పార్లమెంట్ జిల్లా ఇన్చార్జి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదా యకమైన రాజకీయ నాయకుడు తన చివరి శ్వాస వరకు భరతమాత సేవకే అంకితమై పని చేసిన గొప్ప మానవతావాది, ఏకాత్మతా మానవతా వాళ్ళ సిద్ధాంతకర్త అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత ఆయన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి స్ఫూర్తితో గతంలో వాజ్ పాయ్ ప్రభుత్వం గానీ, నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం గానీ దేశంలో చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పనిచేస్తున్నాయని, దీనంతటికీ వారి స్ఫూర్తి ప్రధాన కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ కార్యదర్శి పి.రమణ, బిజెపి నాయకులు వెంకటసుబ్బయ్య, వెంకట్ నాయుడు, మల్లేష్ , పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, ఉపాధ్యక్షులు తోట నగేష్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు గడువులోగా ఫీజులు చెల్లించాలి

విశాలాంధ్ర-మదనపల్లి : ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు గడువులోగా ఫీజులు చెల్లించాలని మదనపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు విద్యార్థులు అందరూ ఇంటర్ పాస్ అయి ఏదో ఒక ఉద్యోగం లేదా ఉపాధి అవకాశాలు పొందాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం 2023 మే నెలలో జరిగిన పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు మరియు అంతకు ముందు పరీక్షలు రాసి ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ నెల 30 తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలని అలాగే తరగతులకు కూడా హాజరు అయ్యే అవకాశాన్ని ప్రభుత్వం మరియు ఇంటర్ విద్య మండలి కల్పించిందని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు ఫీజు చెల్లించి తరగతులకు హాజరు కావాలని తెలిపారు. గతంలో ఫెయిల్ అయిన విద్యార్థులు తరగతులకు హాజరయ్యే అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం కళాశాలకు వచ్చి చదువుకొని పరీక్షలు రాసుకోవచ్చునని తెలిపారు.

రాబోయే తరం ఎలక్ట్రానిక్ మయం

విశాలాంధ్ర - మదనపల్లి: మదనపల్లె సమీపం లో గల మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు అమృత్ కాల్ విమర్శ వికసిట్ భారత్ 2047 కార్యక్రమములో భాగంగా భారతదేశంలోని ఉన్నత విద్యా సంస్థల క్యాంపస్‌లలో అభివృద్ధి సంభాషణ పై కార్యక్రమం ను నిర్వహించినారు. ముందుగా కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క దృక్పథం వైపు దృఢంగా సాగేలా చేయడానికి మన యువ విధానాన్ని పునసమీక్షించడం కోసం ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క దార్శనికత మన యువజన విధానం వెనుక మార్గ దర్శక శక్తిగా ఈ కార్యక్రమం ఉండాలని, టెక్నాలజీ రంగం లో ప్రతి ఒక్కరిని వారి వారి లక్ష్యాలకు అను గునంగా తీర్చి దిద్దడానికి ఈ కార్యక్రమం ఒక మంచి అవకాశామన్నారు. అందులో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యూ ఢిల్లీ కి చెందిన అరిందమ్ లహిరీ, సి.ఈ. ఓ, ఆటోమొబైల్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ పాల్గొన్నారు. కార్యకమం లో ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఆటో మొబైల్ ఇండస్ట్రీ గురుంచి విద్యార్థులకు వివరించారు. భారతీయ సమాజంలోని మూడు ముఖ్యమైన స్తంభాలు ఆర్థిక వ్యవస్థ, నీతి, ఎకోలజీ అండ్ పర్యావరణం అని అన్నారు. ఎలక్ట్రిక్ లేదా ఫ్లెక్స్ ఇంజిన్లతో కూడిన వాహనాలను కొనుగోలు చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఫ్లెక్స్ ఇంజిన్ వాహనాలు 100% పెట్రోల్ లేదా ఇథనాల్ ఉపయోగించవచ్చు. ఈ రెండు వాహనాలు కాలుష్యాన్ని నియంత్రించ డంలో సహాయపడతాయి అని విద్యార్థులు వీటి పై దృష్టి పెట్టాలన్నారు. కార్యకమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, పార్క్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రదీప్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: సీఐ

విశాలాంధ్ర-గాలివీడు: రోడ్డు భద్రతా నియమాల ను పాటించక పోవడంతో యువత విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని సి.ఐ వరప్రసాద్ పేర్కొన్నారు.సోమవారం మండలకేంద్రంలోని స్థానిక ఆర్.ఆర్ కళాశాలలో ఎస్సై వెంకట శివకుమార్ తో కలసి విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి వేగం ప్రమాదకరమని తెలిసినా అదే చేస్తూ ప్రాణాలు కోల్పోయి ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు పుత్రశోకం మిగిలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వాహనదారులు వాహనాన్ని నడిపే ముందు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ పట్ల నిర్లక్ష్యం చేయరాదని, సెల్‌పోన్ డ్రైవింగ్ ను పూర్తిగా నివారించాలన్నారు. మితిమీరిన వేగంతో, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు క్షతగాత్రులకు మాత్రమే కాకుండా ఆత్మీయులకు కూడా బాధను కలిగిస్తాయని, విద్యార్థులు రోడ్లపై డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అభ్యర్థించారు.

భార్య కేసు పెట్టిందని విషం తాగి భర్త ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర- మదనపల్లి : భార్య భర్త పై కేసు పెట్టడంతో మన స్థాపం చెంది విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన సోమవారం నిమనపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఘటనపై బాధితుని కుటుంబ సభ్యులు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని పండ్లపైకి చెందిన రమేష్ 26 భార్య పల్లవి అలిగి పుట్టినింటికి వెళ్లి అదనప కట్నం కోసం వేధిస్తున్నాడని తప్పుడు కేసు స్థానిక పోలీస్ స్టేషన్లో పెట్టడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. దానికి తోడు కాపురానికి రావాలని భార్యను పిలవడాని అత్తగారి ఇంటికి వెళ్లడంతో కర్ణాటకలో ఉన్న పెద్దలపల్లికి చెందిన అత్తామామలు భార్య కలిసి తీవ్రంగా కొట్టి గాయపరిచారు. ఇంటికి చేరుకున్న బాధితుడు, జీవితంపై విరక్తి చెందడంతో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు గమనించి బాధ్యతని చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా, డాక్టర్లు పరీక్షించి వైద్యం అందించడంతో కోలుకుంటున్నాడు. నిమ్మనపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్‌విబిసి ఛానల్‌లో గణేష్ నిమజ్జనం ప్రసారం

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు పంచాయతీ చరిత్ర లో తొలిసారిగా గణేష్ నిమజ్జనం టిటిడి ఎస్‌విబిసి ఛానెల్ లో ప్రసారం చేయడంపై పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు గత మాసంలో పీలేరు నియోజ కవర్గం కెవి. పల్లిలో జగనన్నకు చెబుతాం కార్యక్రమంలో పాల్గొన్న పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేచింతల రామచంద్రా రెడ్డి, అన్నమయ్యజిల్లా జాయింట్ కలెక్టర్ అహమ్మద్ లకు కలసి పీలేరులో జరిగే గణేష్ నిమజ్జనం కార్యక్రమం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోజరిగే గణేష్ విగ్రహల నిమజ్జనం కార్యక్రమలు తలపించే విధంగా జరుగుతాయని ఇలాంటి మంచి కార్యక్రమం టిటిడి ఎస్‌విబిసి ఛానెల్ లో ప్రసారం చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. అలాగే పీలేరు ప్రజల కోరిక, తన చిరకాల కోరిక తమ రాజకీయ గురువులు తౌలుత రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి ల ఆశీస్సులతో టిటిడి ఎస్‌విబిసి ఛానెల్ లో ప్రసారం చేసినందుకు హర్షిస్తు వారికీ ప్రత్యేక కృతజ్ఞతలతో పాటు అభినందనలు తెలుపుతున్నని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా తెలిపారు.ఈ కార్యక్రమంలోపీలేరు గణేష్ ఉత్సావ కమిట్ సభ్యులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి: కేంద్రప్రభుత్వం చేపట్టిన మేరా దేశ్- మేరా మట్టి కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వామ్యులై స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకుని వారి అడుగుజాడల్లో నడవాలని అన్నమయ్య జిల్లా శ్రీరామ్ పురుషోత్తం తెలిపారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రధాన మంత్రి మోడీ మేరా దేశ్- మేరా మట్టి కార్యక్రమంను ప్రవేశ పెట్టడం జరిగిం దన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ కొనసాగింపుగా మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమంను నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ పాఠశాల ల విద్యార్థినీ విద్యార్థులు స్వాతంత్ర్య సమారయోధులు వేష ధారణ లో బాలికొన్నత పాఠశాల నుండి బస్టాండ్ మీదుగా ఘనంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌టీ రాధ, కో ఆర్డినేటర్ జనార్దన్, వ్యాయామ సంఘ ప్రధానకార్యదర్శి వీరంజనేయులు, రెడ్డేయ్య, వరద రాజు, లలితమ్మ లక్ష్మీదేవి, అధికారులు పాల్గొన్నారన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టు తీరు ప్రజాస్వామికం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: టీడీపీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు అప్రజాస్వామికమని టిడిపి నియోజక వర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాద నాయుడు అగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు యువత ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు జరిగాయి. ఈ రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 13 వ రోజుకు చేరుకు న్నాయి. ఆయన మాట్లాడుతూ ఆరాచక పాలనకు అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆదారాలు లేని అక్రమ కేసులు నిలబడవన్నారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు. గంగరాజు వెంకటేశ్వరరాజు, పులెల రమేష్ బాబు, కెకె చౌదరి, మాచినేని విశ్వేశ్వరనాయుడు, సురేష్ వర్మ, ముద్దలూరు నరసింహ రాజు, కస్తూరి నాగరాజ చౌదరి, అనితదీప్తి, బుంగటావుల రాజశేఖర్, మద్దిన గిరినాయుడు, ఆకెపాటి సుకుమార్ రెడ్డి, కటికం నాగరాజు, వలిమి కుమార్, సాయి, తేనేపల్లి చిన్న దీక్షలలో కూర్చోన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ పోలీస్ యంత్రాంగాన్ని హెచ్చరించారు. సోమవారం ఉదయం కోడూరు ఐసిడిఎస్ కార్యాలయం నుండి టోల్ గేట్ మీదుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు.జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.పోలీసులకు, చంద్రశేఖర్ కు,అంగన్ వాడి వర్కర్స్ కు వాదోపవాదాలు జరిగాయి.అక్కడ పరిస్థితి ఉద్రిక్తతంగా మారడంతో పోలీసులు చంద్రశేఖర్ ను అదుపులోకి తీసుకోవడంతో తమ నాయకుని వదలి పెట్టాలని అంగన్ వాడి టీచర్లు హెల్పర్లు పోలీస్ స్టేషన్ ను ముట్టడించారు.పోలీసులకు అదుపు చేయడం సాధ్యం కాక సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్ వాడి వర్కర్స్ కు నోటీసు లు ఇచ్చి, గృహ నిర్బంధం చేసి విజయవాడ ధర్నా చౌక్ కు వెళ్లనివ్వకుండా ఎక్కడపడితే అక్కడ ఆక్రమంగా అరెస్టు చేయడం చట్టరీత్యా నేరమన్నారు.శాంతి యుతంగా నిరసన తెలిపే హక్కు ఉందన్నారు.మాట తప్పిన సిఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు .పద్మావతి, వెన్నెల,దుర్గ, ఈశ్వరమ్మ,మాధవి,రోజ, రెడ్డమ్మ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా జీవన సాఫల్య పురస్కారం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్. నారాయణరెడ్డి

విశాలాంధ్ర-కాశినాయన : సోమవారం రాత్రి గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన పేరు మీద జీవన సాఫల్య పురస్కారాలు ఏర్పాటు చేసిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకురాలు డాక్టర్ సరోజినమ్మ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ బొగ్గులకుంట తిలక్ రోడ్ హైదరాబాదు నందు సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సినీ హాస్యనటులు ఎస్ సుదర్శన్ పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ సరోజినమ్మ చేస్తున్న సేవలు అనంతమన్నారు. మనిషి ఎదిగే కొద్ది ఒదిగిఉండాలన్నారు. ఆసహనం సరోజినమ్మకుందన్నారు. అభిలాష హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకురాలు డాక్టర్ సరోజినమ్మ మాట్లాడుతూ స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి విశ్వకవి అయినటువంటి గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని గుర్రం జాషువా లాంటి గొప్పకవి పేరుమీద పురస్కారాలు అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇందులో భాగంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్. నారాయణరెడ్డి సంఘసేవకులకి సన్మానం చేయడం మేము మా సంస్థ సభ్యులు అదృష్టంగా భావిస్తున్నామన్నారు. నిరంతర సేవలో ఉంటూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఇంట్లో తిని వీధిలో పనిచేయడం చాలా గొప్పవిషయం అన్నారు కోట్ల మందిలో కొంతమంది మాత్రమే బి యస్ నారాయణరెడ్డి లాంటి వ్యక్తులు కనబడతారన్నారు. అనాధలు అభాగ్యులను ఆదుకోవడం అనాధలకు అంత్యక్రియలు నిర్వహించడం అనేది గొప్ప ఆదర్శభావం గుండె ధైర్యం కూడా కలిగి ఉండాలన్నారు. అవి అన్ని బి యస్ నారాయణరెడ్డికి ఉన్నాయని కొనియాడారు. సన్మానం పొందిన అనంతరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు మాట్లాడుతూ మహబూబ్ నగర్ (పాలమూరు) అంటే వెనుకబడిన జిల్లా అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నుంచి కూడా నానుడు ఉంది అలాంటి జిల్లాలో ఉన్న అభిలాష హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకురాలు డాక్టర్ సరోజినమ్మ చేస్తున్న అవిరామ కృషి ఎంతో గొప్పదన్నారు. అలాగే అనాథ శవాలకు అంత్యక్రియలు చేయించడం అనాథ బిడ్డలను ఆదుకోవడం బర్తలు చనిపోయిన వారు విడాకులు తీసుకున్న మహిళలకు ఏదో ఒక రకంగా బతుకు తెరువు చూపించటం చేస్తూ ఉన్న సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ సరోజినమ్మ రామ్ కుమార్ నన్ను గుర్తించి గుర్రం జాషువా జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేసినందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులు డాక్టర్ సరోజినమ్మతోపాటు సినీ హాస్యనటులు ఎస్ సుదర్శన్, బస్ స్టాప్ కోటేశ్వరరావు సినీ నటులు, పూర్వపు సినీనటి కుక్క పద్మావతి, అసిస్టెంట్ డైరెక్టర్ గుర్రపు విజయ్‌కుమార్, ఎం.గౌతమ్ సినీ డైరెక్టర్, ఫైజాన్ సినీ హీరోయిన్, కపిల్ దేవ్ టీవీ ప్రోగ్రాం ప్రొడ్యూసర్, రామ్‌కుమార్ అడ్వైజర్, డాక్టర్ కావడీ ఎల్లయ్య బుక్ రైటర్ డైరెక్టర్, నేటి అమరావతి చీఫ్ ఎడిటర్ ఎం సి హెచ్ సుబ్బారెడ్డి, ట్రాన్స్ జెండర్ తారా బుజ్జి గుర్రం జాషువా పేరు మీద పురస్కారాలు పొందిన స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపకులు సోషల్ వర్కర్స్ గుర్రం జాషువా అభిమానులు అందరూ పాల్గొన్నారు.

బీసీలకు ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని గుర్తించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బిసి సంక్షేమ సంఘము కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు దుడం రెడ్డి బాబు మాట్లా డుతూ, బిసిలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న టువంటి ద్రోహాన్ని గమని ంచి బీసీల ందరూ, కుల సంఘాలు ఐక్యమత్యంతో ఏకతాటిపై ఉండి రాబోయే 2024 ఎన్నికల్లో బీసీలను గెలిపించుకొలని పిలుపునిచ్చారు, బిసి హక్కులను బీసీ రిజర్వేషన్ కాపాడుకోవాలంటే బీసీలు అసెంబ్లీలో కూర్చోవాలి. 175 నియోజకవర్గ లో బీసీలు ఎమ్మెల్యే స్థానలకు పోటీ చేయాలి. అప్పుడే రాజ్యాధికారం దక్కుతుంది. ఉచితాలు వద్దు, మన బడుగు బలహీన వర్గాలకు కావాల్సింది ఉచిత విద్య,ఉచిత కరెంట్,ఉచిత వైద్యం, ఉచిత న్యాయం, తప్ప మరి ఇంకా వేరే ఏవి ఉచితాలు మనకి వద్దు, ఎందుకంటే మన నుంచి ప్రభుత్వాలు దండుకొని రాజకీయనాయకుల ఆస్తులు పెంచుకుంటున్నారు రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారు, ఆంధ్రప్రదేశ్ ను విజినుల్ల మరియు శ్రీలంక లాగా చూడు కూడదు అంటే వైసీపీ, టీడీపీ లను భూస్థాపీతం చెయ్యాలి. బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్. కడప నగరంలో జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు చల్లా నాని మాట్లాడుతూ రాష్ట్రంలో మిగులు భూములు ఏమైపో తున్నాయి. మిగులు భూములను రాష్ట్రంలో ప్రజలకు పొంచాలి. రాష్ట్రంలో వెనుకబడిన కులాలకు. ప్రతి తెల్ల కార్డు ఉన్న కుటుంబానికి రెండు ఎకరాల వ్యవసాయ భూమిని, 3 సేంట్ల ఇంటి స్థలానికి మంజూరు చేసి, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వమే ముంధుకు రావాలి. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని యువతకు ఉపాధి కల్పించాలని కోరతున్నాను. ఈ కార్యక్రమంలో కడప జిల్లా మైనారిటీ యువజన అధ్య క్షులు షేక్ ఖాదరవల్లి, బీసీ సంక్షేమ సం ఘం రాష్ట్ర చేనేత అధ్యక్షులు ఓర్స్ వీర భాస్కర్ మాట్లా డుతూ రాష్ట్రంలో చెనేత కార్మిక కుటుంబాలకు ఇన్సూరెన్స్ .. 45 . సంవత్సరలు పైబడిన వారికి పెంక్షన్ మంజూరు చెయ్యాలన్నారు. జగన్ సీఎం అయినప్పటి నుంచి నేతన్న కు తీవ్ర ద్రోహంచేశారు అప్కోలో ఉన్నస్కూల్ యూనిఫ్యూమ్‌లు సప్లయ్ చెయ్యకుండా నిల్వ ఉంచారు. .కావున నేతన్నలను కపడకుండా వళ్ళు ఆత్మహత్యకు ప్రభుత్వమే కార ణం చేనేత డిపార్ట్ మెంట్ అధికారులు చూసి చూడన ట్టు వ్యవహారి స్తున్నారు.. చేనేత కార్మికు లకు .ముడి సరుకులు అధిక ధరలు పెరగడం వల్ల నేతన్నల ఇతర రాష్ట్రాల కు వలసపో తున్నారు వలసలను ప్రభుత్వం మే ఆపాలి. చేనేత రంగాన్ని కాపాడాలి జిల్లా బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం నాయకులు ఎస్.మాణికుమార్. షేక్ మహమ్మద్‌రఫీ.షేక్‌మహ మ్మద్‌సిరాజ్, షేక్ అస్లాం.. సంఘం బీసీ సంక్షేమం మదనపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు. విశ్వనాథ్. అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఆఫన్ బిసి సమావేశంలో పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు వరించిన ఎంయుఐఓ గ్లోబల్ ఎక్సలెన్స్ సర్వీస్ అవార్డ్

విశాలాంధ్ర-రాయచోటి: ఎం.యు.ఐ.ఓ గ్లోబల్ ఎక్సలెన్స్ సర్వీస్ అవార్డ్ ని కేంద్ర పర్యటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రిజి.కిషన్ రెడ్డి చేతులమీదుగా వినయ్ కుమార్ అందుకు న్నారు. సోమవారం హైదరాబాద్ ,కాచిగూడలోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కార్యాలయం నందు ఎం.యు.ఐ.ఓ గ్లోబల్ ఎక్సలెన్స్ సర్వీస్ అవార్డ్‌ని కేంద్ర పర్యటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి చేతులమీదుగా వినయ్‌కుమార్ అందుకున్నారు. ఉత్తమ సేవలతో ప్రజల్లో గుర్తింపు పొందిన రాయచోటి యువకుడు వీరబల్లి వినయ్ కుమార్ కు అరుదైన గౌరవం లభించింది.వినయ్ కుమార్ విద్యార్థిదశ నుంచే ఎన్నో విస్తృతస్థాయి సేవా కార్యక్ర మాలు చేస్తున్నారు . దాదాపుగా గత ఆరు సంవత్సరాల నుండి రక్తదాన కార్యక్రమాలు , రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంప్‌లు, అన్నదాన కార్యక్రమాలు, విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు మరియు కంటి పరీక్షలు నిర్వహించడం, విస్తృతంగా చెట్లు నాటే కార్యక్రమాలు , యువతకు అవగాహన సదస్సులు నిర్వహించడం వంటి విస్తృత స్థాయి సేవ కార్యక్రమాలే కాకుండా గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థుల్లో వుండే నైపుణ్యలను , నైతిక విలువలను వెలికితీసేందుకు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు ,వైజ్ఞానిక సదస్సు ,వ్యాసరచన, చిత్రలేఖనం , పాటల పోటీలు , భారతీయ సంప్రదాయాలను ప్రోత్సహించే కార్యక్రమాలు వంటి తన తరఫున దాదాపుగా ఎన్నో కార్యక్రమాలు ఉచితంగా విద్యార్థుల కోసం నిర్వహించారు . విద్యార్థుల్లో ఉండే ఎన్నో నైపుణ్యాలను వెలికితీసేందుకు కృషిచేసి కార్యక్రమాలు నిర్వహించడమే కాక వాళ్ల నైపుణ్యాల్ని బేస్ చేసుకొని రాష్ట్ర , జాతీయ స్థాయి దాకా విద్యార్థులను ప్రోత్స హించే కార్యక్రమాలు వినయ్‌కుమార్ నిర్వహించారు.సేవలకు గుర్తింపు పొంది చిన్న వయసు లోనే సేవ కార్యక్రమాలను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో ఎం.యు.ఐ.ఓ గ్లోబల్ ఎక్సలెన్స్ సర్వీస్ అవార్డ్‌ని అందుకోవడం పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు వినయ్ కుమార్‌ని అభి నందించి భవిష్యత్తులో విద్యార్థులకు యువతకు ఉపయోగపడే కార్యక్రమాలు మరి ఎన్నో చేయాలని ఆశీర్వదించారు . అతి చిన్న వయసులోనే వినయ్ కుమార్ అంతర్జాతీయ స్థాయిలో ఎం.యు.ఐ.ఓ గ్లోబల్ ఎక్సలెన్స్ సర్వీస్ అవార్డ్‌ను అందుకోవడంపై వినయ్ కుమార్‌ను పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

అర్జీదారుల సమస్యలను నాణ్యతగా త్వరితగతిన పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్

విశాలాంధ్ర - రాయచోటిటౌన్: జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు... ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, డిఆర్వో సత్యనారా యణలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ.... పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాల న్నారు. అలాగే ఈనెలలో గాలివీడు, కె.వి పల్లి, పెనగలూరు, నిమ్మనపల్లి మండల కేంద్రాలలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన అర్జీలను తదుపరి వారం లోగా తప్పనిసరిగా పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను కలెక్టరు ఆదేశించారు. అనంతరం అర్జీదారులనుండి వారు దరఖాస్తులను స్వీకరించారు.

పీలేరు మండల విద్యాశాఖ కార్యాలయంలో

“మేరీ మట్టి మేరా దేశ్”కార్యక్రమం

విశాలాంధ్ర-పీలేరు: మేరీ మట్టి మేరా దేశ్" కార్యక్రమంలో భాగంగా పీలేరు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో "మట్టీ కా నమన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక అయ్యప్ప రెడ్డి కాలనీ, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, జడ్పీ ఉన్నత ప్రధాన పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బోధనా సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు కలశంలో మట్టిని సేకరించి దేశ నాయకుల చిత్రపటాలతో 'మేరీ మట్టి మేరా దేశ్' నినాదాలతో పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా మండల విద్యాశాఖకార్యాలయం వరకు వచ్చారు. వారు సేకరించిన మట్టిని మండల విద్యాశాఖ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు వై.లోకేశ్వర్ రెడ్డి, బి.పద్మావతి మాట్లా డుతూ దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గౌవించుకునేందుకు ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్న ట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో నిర్వహింప బడుతుందని అన్నారు.మన రాజధాని అయిన ఢిల్లీ లో కొత్తగా నిర్మించిన పార్లమెంట్ ఆవరణలో గల ఉద్యానవనంలో సేకరించిన మట్టిని వేయడం జరుగుతుందని తెలిపారు. ఆజాదీ కా అమృత్ మహో త్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈ ముగింపు ఉత్సవాలు జరుపుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల నుండి సేకరిం చిన మట్టిని ఒక కలశంలో పొందుపరిచారు. అంతేకాకుండా విద్యార్థులందరి చేత "పంచ్ ప్రాన్" ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప రెడ్డి కాలనీ జడ్పీ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఫౌజియాబేగం, ఉపాధ్యాయులు జానం సుజాత, సంపూర్ణమ్మ (సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయిని), స్వప్నలత, విజయ కుమారి, గంగయ్య, ఉమామహేశ్వరి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.జి నటరాజ, ఉపాధ్యాయులు జనార్ధన్, రమణ, రాజన్న, గౌస్, నాగవేణి, కిషోర్, ముని రామయ్య, జడ్పీ ప్రధాన ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ (సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు), మనోహర్, విద్యార్థినీ విద్యార్థులు, మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

భారత చైతన్య యువజన పార్టీ జిల్లా సమన్వయ సారథిగా ఈశ్వరయ్య

విశాలాంధ్ర-పీలేరు: భారత చైతన్య యువజన పార్టీ అన్నమయ్య జిల్లా సమన్వయ సారధిగా పీలేరుకు చెందిన ఈశ్వరయ్య భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ ద్వారా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ రైతు చైతన్యం, యువజన పోరాటం, సామాన్యుడే సారధి భారత చైతన్య యువజన పార్టీ ఆవిర్భావించిందని తెలిపారు. రాష్ట్రంలో కుటుంబ వారసత్వ దోపిడి రాజకీయాల నుండి విముక్తి కోసం అలాగే సామాన్యుడు చేతిలో అధికారం కోసం స్వచ్ఛమైన ప్రజా రాజకీయం కోసం పార్టీ అభివృద్ధి చెందని పార్టీ విధానాలు సిద్ధాంతాలు ప్రజలు చేరువచేసే బాధ్యత తీసుకొని ఈ ప్రభుత్వ అరాచకాన్ని దోపిడి పార్టీలపై పోరాడి రాష్ట్రంలో స్వచ్ఛమైన ప్రజా రాజకీయ లక్ష్యంగా నిర్మాణం అవుతున్న ఈ నవశకంలో సామాన్యుడి గళంగా, పేదింటి అండగా పార్టీకి కంకణబద్ధుడిగా,బాధ్యతగా,ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకొని వాటిని బలోపేతం చేస్తూ ప్రజా బహుళ్యంలో ముందడుగు వేస్తానని ఈశ్వరయ్య పేర్కొన్నారు.

మార్నింగ్ విజిట్‌లో కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ మార్నింగ్ విజిట్ లో భాగంగా అప్సర సర్కిల్, ఎన్జీవో కాలనీ, భగత్ సింగ్ నగర్ ప్రాంతాలను సంబంధిత ఇంజనీరింగ్ విభాగ అధికారులు టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులు మరియు శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. అప్సర సర్కిల్ వద్ద ఉన్నటువంటి డ్రైనేజీ ను పరిశీలించారు. అప్సర సర్కిల్ వద్దనున్నటువంటి డ్రైనేజీ ను మరింత ఎక్స్టెండ్ చేయుటకు తగిన ప్రణాళికలను చేయవలసిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. డ్రైనేజ్ నుండి వచ్చు మురికి నీరు సజావుగా వెళ్ళుటకు సిల్ట్ తీసి వేయించి విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగా అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా అక్కడ కల్వర్టు ఏర్పాటు చేయుటకు తగిన ప్రణాళికలను తీసుకోవాల్సినదిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. ఎన్జీవో కాలనీ పరిశీలనలో భాగంగా పలు ప్రాంతాల నందు సింగిల్ లేయర్ రోడ్డు ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. ఆ ప్రాంతం నందు ఉన్నటువంటి డ్రైనేజీ ను పలు మార్పులను చేయవలసినదిగా నీటి ప్రవాహము సజావుగా వేలుటకు తగిన ప్రణాళికలను చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురుకుల్ విద్యాపీట్ పాఠశాల ఎదుట నీరు నిల్వ ఉండడం వలన వాటిని వెంటనే మళ్లింపు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు శానిటేషన్ విభాగ అధికారులకు సూచించారు. అనంతరం స్ట్రాంగ్ వాటర్ డ్రైన ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నుండి గురుకుల్ విద్యాపీట్ పాఠశాల వరకు తగిన ప్రణాళికలను సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ బాగా అధికారులకు మరియు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు. స్ట్రామ్ వాటర్ డ్రైన్ పై ఎటువంటి ఎంకరేజ్మెంట్ ఉండిన యెడల వాటిని తక్షణమే తొలగించవలసిందిగా టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగా అధికారులకు ఆదేశించారు.

ఆరోగ్య పథకాలపై విస్తృత ప్రచారం కల్పించండి

విశాలాంధ్ర-పీలేరు: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యసాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగంలో విప్లాత్మకమైనటువంటి పథకాలను ప్రవేశపెట్టిందని, అవన్నీ మారుమూల నివసిస్తున్న గ్రామీణ ప్రజలకు చేరువయ్యేలా ఆరోగ్య సిబ్బంది విస్తృత ప్రచారం కల్పించాలని జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ లోకవర్ధన్ పేర్కొన్నారు. కంభంవారిపల్లె మండలం గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మరియు సిబ్బందితో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమంలో భాగంగా ప్రతి వ్యక్తికి అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని మరియు ఆరోగ్య పథకాలపై వారికి పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రతి గర్భవతికి ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, జననీ సురక్ష యోజన, ఆరోగ్య ఆసరా, తల్లిబిడ్డ వాహన సేవల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆరోగ్య సిబ్బందిదేనన్నారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ లో భాగంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చే అందరు వ్యక్తుల్ని ఎలక్ట్రానిక్ హెల్త్ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు, తద్వారా వారికి త్వరితగతిన సేవలు అందుతాయని వివరించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శ్యామల, డాక్టర్ రేష్మ, సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మి, పబ్లిక్ హెల్త్ నర్స్ రమాదేవి, సీనియర్ అసిస్టెంట్ గిరిధర్ రెడ్డి, సూపర్వైజర్లు పురుషోత్తం, రుక్మిణి, స్టాఫ్ నర్సులు జలజ మరియు గీతారాణీ పాల్గొన్నారు.

గడువులోగా ఇన్స్పైర్ నామినేషన్లు సమర్పించండి

- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం

విశాలాంధ్ర-రాయచోటి: సెప్టెంబర్ 30వ తేదీ తో ఇన్స్పైర్ నామినేషన్ల గడువు ముగుస్తోందని ఆలోపు జిల్లాలోని ప్రతి పాఠశాల నామినేషన్లు సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం పురుషోత్తం తెలిపారు. సోమవారం మధ్యాహ్నం రాయచోటి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లకు ఇన్స్పైర్ మనాక్ నామినేషన్ల అవగాహన సదస్సును జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి నిర్వహించారు. ఈ సమావేశం లో శ్రీరామ్ పురుషోత్తం మాట్లాడుతూ ఇన్స్పైర్ నామినేషన్ ల సమర్పణలో అన్నమయ్య జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలని అన్నారు. విద్యార్థులలో దాగివున్న శాస్త్రీయ భావాలను వెలికితీయడానికి ప్రతి పాఠశాల ప్రయత్నించాలని అన్నారు. విద్యార్థుల వినూత్నమైన ఆలోచనలకు పదును పెట్టి ప్రోత్సహించాలని అన్నారు.నిర్లక్ష్యం తగదని ప్రతి పాఠశాల నుంచి నామినేషన్లు సమర్పించాలని ఆయన తెలిపారు. స్థానిక సమస్యలకు పరిష్కారంగా విద్యార్థుల ఆలోచనల నుంచి పుట్టుకొని వచ్చిన పరిష్కారాలతో వినూత్నమైనటువంటి ప్రాజెక్టులను రూపొందించి సమర్పించాలన్నారు. వెనుకబడ్డ ప్రైవేటు పాఠశాలలు: ఇన్స్పైర్ నామినేషన్ల సమర్పణలో జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు చాలా వెనుకబడ్డాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఆవేదన వ్యక్తపరిచారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలను ఆమలు పరచడంలో నిర్లక్ష్యం తగదన్నారు. పాఠాలు బోధించడమే చదువు కాదని అన్నారు. విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న విభిన్న వైఖరులను తప్పనిసరిగా ప్రోత్సహించాలని అన్నారు. నామినేషన్లు సమర్పించని ప్రతి ఒక్కరిపై శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఐడియా కాంపిటీషన్ నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేయాలన్నారు. ప్రాథమికోన్నత పాఠశాల నుండి మూడు, ఉన్నత పాఠశాల నుంచి ఐదు నామినేషన్లు సమర్పించాలన్నారు. విద్యార్థులలోని శాస్త్రీయ వైఖరులను పెంపొందించడం కోసం ప్రాజెక్టులు రూపొందించి సమర్పించేటట్లు ప్రోత్సహించడం బరువుగా చూడక, బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బాలాజీ, వెంకట శివారెడ్డి, కరిముల్లా, ఏ యస్ ఓ నాగేంద్రా రెడ్డి,సీఆర్పీలు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

24X7 ఆన్‌లైన్ డెలివరీ సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

--- సయ్యద్ సలావుద్దీన్, డా. సోహెల్ ---

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం మేకల దొడ్డి వద్ద యువకులు షకీల్ అహ్మద్, అజ్మాల్ షఫీక్, అసిఫ్ అహ్మద్‌లు 24× 7 ఆన్‌లైన్ డెలివరీ సర్వీస్ నూతన ఆఫీస్ ను ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, ప్రముఖ డాక్టర్ సోహైల్ అహ్మద్ లు సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పానిపూరి మొదలుకొని ఐస్ క్రీమ్, వాటర్ క్యాన్, మెడిషన్, తదితర ప్రతి నిత్యవసర వస్తువులు అందజేయబడుతుందన్నారు. ఈ ఆన్‌లైన్ డెలివరీ సేవలను కడప ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. డెలివరీ సెల్ నెంబర్ 8309740044 సంప్రదించాలని వారు తెలిపారు.

గ్రీవెన్ సెల్ అర్జీదారులకు, ప్రజలకు ఉచిత అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటి: ప్రతి సోమవారం నాడు జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా కలెక్టరేట్, ఎస్ పి కార్యాలయాలకు వచ్చే గ్రీవెన్ సెల్ అర్జీదా రులు, ప్రజలకు ఎం ఎల్ ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమం నేటితో 36 వ వారానికి చేరుకుంది. వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ సౌజన్యంతో ఈ సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్, ఎస్ పి కార్యాలయాలకు గ్రీవెన్ సెల్ నిమిత్తం వచ్చిన అర్జీ దారులు, ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రుచికరమైన భోజనంతో పాటు అరటిపండును సైతం అందచేస్తు న్నారు. వారం వారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, దాతల సౌజన్యంతో గ్రీవెన్ సెల్ రోజున జిల్లావ్యాప్తంగా వచ్చే ప్రజలకు రుచికరమైన,నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తుండడం హర్షణీ యం, ఆదర్శనీయమంటూ జిల్లా వ్యాప్తంగా ప్రజలు అభినందించి స్తున్నారు. భోజనం వడ్డింపులో వైఎస్ఆర్ సిపి నాయకులు సుగవాసి శ్యామ్,అమీర్ ,జావీద్,బేపారి జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నిరాహార దీక్ష

విశాలాంధ్ర -మదనపల్లి : మదనపల్లెలో 12వ రోజు మాజీ శాసనసభ్యులు రమేష్ గారి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష జరిగింది ఈ సందర్భంగా నిమ్మనపల్లి మండలానికి చెందిన తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొ న్నారు ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా పని చేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఒకానొక సందర్భంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ విడిపోతే తెలంగాణ పోవాలంటే వీసా పాస్పోర్ట్ కావాలా అని కెసిఆర్ ను ఉద్దేశించి అన్న మాటలు ఈరోజు అతని తనయుడు అక్షరాల అమలు చేస్తున్నాడని తెలంగాణ నుండి సొంత రాష్ట్రానికి రావాలంటే పోలీస్ నిర్బంధాల మధ్య అడుగడుగున ఇబ్బంది పెడుతున్నారని నిన్న హైదరాబాద్ నుండి రాజమండ్రి కి నారా బ్రాహ్మణికి సంఘీభావం తెలపడానికి వేలాదిగా తరలివచ్చిన ఐటీ ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారని సొంత రాష్ట్రానికి రావడానికి కూడా సెల్ఫోన్ చెక్ చేసి వాట్సాప్ చాటింగ్ చూసి పంపించారని ఇది వ్యక్తిగత గోప్యత చట్టానికి విరుద్ధమని అనేక రాష్ట్రాల్లో మేము పర్యటిస్తున్న ఏ రాష్ట్రంలో కూడా ఇంత నిర్బంధం లేదని ఐటి ఉద్యోగులు వాపోవడం చూస్తూ ఉంటే ఆంధ్రప్రదేశ్లో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని తెలిపారు డైవర్షన్ పాలిటిక్స్ లో జగన్మోహన్ రెడ్డి దిట్టని తెలుగుదేశం శ్రేణులు అన్నిటిని చంద్రబాబు నాయుడు గారి అరెస్ట్ మీద మరలచి ఓటర్ లిస్టును వారు తయారు చేసుకుంటున్నారని మదనపల్లి నియోజకవర్గంలోనే 20వేల ఓట్లను తొలగించి మరో 20 వేల ఓట్లను అదనంగా చేర్చాలని కాబట్టి తెలుగుదేశం కార్యకర్తలు అందరూ నిశితంగా ఓటర్లు పరిశీలన కార్యక్రమం చూడాలని పరిస్థితి చేజారి పోకుండా నిత్యము ఓటర్ లిస్ట్ మీద నిగా పెట్టాలని ఇది అందరి బాధ్యత అని తెలిపారు పోలీసులు మాకు సోదర సమానులని వారితో మాకు ఎటువంటి గొడవలు గాని భూ పంచాయతీలు గానీ లేవని వారు రాజ్యాంగం మా కల్పించిన హక్కులను కాపాడాలని అంతేతప్ప ఐపిసి సెక్షన్లు మానేసి వైసిపి సెక్షన్లు అమలు చేస్తే మంచిది కాదని పోలీసు మీకు ఏమైనా ప్రత్యేకమైన అలవలసలు ఏమన్నా పోలీసులకు ఇస్తున్నారా అని ప్రశ్నించారు సిఆర్పి కూడా ఇవ్వలేదని డి ఎ లు కూడా పెండింగ్ పెట్టారని సకాలంలో జీతాలు కూడా చెల్లించలేదని ఇస్తున్నటువంటి అలవెన్స్ కోత కోసి వేతనాలు తగ్గించారని ప్రకాశం జిల్లాలో ప్రకాష్ అనే కానిస్టేబుల్ సకాలంలో మాకు డిఎల్ ఇవ్వాలి అని కోరిన నేరానికి అతని సస్పెండ్ చేశారని కాబట్టి పోలీసులు కూడా ఈ ప్రభుత్వంలో ఎటువంటి న్యాయము జరగలేదని కావున పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి క్లస్టర్ ఇంచార్జ్ మునిరత్న మాజీ జడ్పిటిసి రెడ్డప్ప రెడ్డి మాజీ సర్పంచ్ లక్ష్మన్న ఉదయ్ కుమార్ భద్రా విద్యాసాగర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భవాని ప్రసాద్ తులసీదర్ నాయుడు సుధాకర్ మేకల రెడ్డి శేఖర్ చల్లా నరసింహులు శంకర రాజశేఖర్ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం వేడుకలు హైదరాబాద్ తర్వాత పీలేరే

-మాజీ ఎమ్మెల్యే జీవీ. శ్రీ నాథ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు గణేష్ ఉత్సవాలు టీటీడీ ఎస్వీబీసీ ఛానల్ లో ప్రసారం అయినట్లు పీలేరు మాజీ శాసనసభ్యులు జివి శ్రీనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్ తర్వాత అతి వైభవంగా జరిగేది పీలేరు పట్టణంలోనే అని అన్నారు. సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం పీలేరు పట్టణంలో అతి వైభవంగా జరుగుతుండడంతో పై వేడుకలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహకారంతో టీటీడీ వారి ఎస్వీబీసీ ఛానల్ లో ప్రసారమైందని అన్నారు. ఇక ప్రతి ఏడాది రాష్ట్రంలోని కనివిని ఎరుగని రీతిలో నిర్వహిస్తామని, ఎస్వీబీసీ ఛానల్ లో ప్రత్యక్ష ప్రసారం అందిస్తామని అన్నారు. గణేష్ నిమజ్జనం కమిటీ ప్రధాన కార్యదర్శి వారణాసి మోహన్ రెడ్డి మాట్లాడుతూ వినాయక విగ్రహాల ఊరేగింపు తెల్లవారి 10 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు జరిగి అనంతరం అయ్యప్ప నాయినిచెరువులో నిమజ్జనం జరుగుతుందని అన్నారు. అయినా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా గత 38 సంవత్సరాలుగా ప్రతి ఏడాది జరుగుతుందని అన్నారు. అందుకు సహక రించిన పోలీసు, విద్యుత్, పంచాయతీ అధికారులకు విగ్రహ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టీటీడీ ఎస్వీబీసీ ఛానల్‌లో ప్రసారమైన పీలేరు గణేశ ఉత్సవం వేడుకలు సిడిని, కరపత్రాలను ఆవిష్కరించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కాకులారం భాస్కర్‌రెడ్డి, వారణాసి మోహన్ రెడ్డి, జ్ఞానం శ్రీధర్, బిజెపి రమణ, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ పురుషోత్తం, ప్రముఖ కళాకారిణి పాలగిరి హరిత, కండక్టర్ ప్రమీల తదితరులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ప్రముఖ కళాకారిణి పాలగిరి హరిత చేసిన భరత నాట్యం అందరిని అలరించింది. పైకార్యక్రమంలో వైఎస్ఎంపీపీఎన్.వి.చలపతి, షి సంస్థ నిర్వాహ కులు డాక్టర్ పి.వీ.ఎస్ లక్ష్మి సుధాకర్, వార్డు సభ్యులు విక్టరీ వెంకట రమణారెడ్డి, ఆబీద్, ఏ.ఎస్ హబీబ్, మల్లికార్జునరెడ్డి (విశ్రాంతి ఉపాధ్యాయులు), వైసీపీ నాయకులు డివి.రమణ అలియాస్ పెద్దోడు, మునీర్, స్టాంపుల నర్సింహారెడ్డి, మల్లెల శ్రీనాథ్ రెడ్డి, పంచాయతీ ఈవో ప్రసాద్ రెడ్డి, పట్టణంలోని సచి వాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు, పాల్గొన్నారు.